వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 2, జులై 2023 16 పేజీలు

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్షలు

### - సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రవీణ్య



2 లో..

### ఉత్పత్తి పెంపునకు

## ప్రతి ఉద్యోగి సహకరించాలి

2 లో..







# ఉత్పత్తి పెంపునకు ప్రతి ఉద్యోగి సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

## - గైర్హాజరు శాతం తగ్గింపునకు చర్యలు
## - ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు

**భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి పెంపునకు ప్రతి ఉద్యోగి సహకరించాలని జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులలో ఓసీపీలలో ఉత ్పత్తి ఆశించిన మేరకు ఉత్పత్తి చేయలేకపోతున్నామని, ఇందుకు ప్రధానంగా భూసేకరణ సమస్య కారణమని అన్నారు. గైర్హాజర్ విషయంలో కార్మికులకు కౌన్సి లింగ్ నిర్వహించినప్పటికి వారి విధానంలో మార్పు రావటం లేదని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా రక్షణ పరంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు షిఫ్ట సమయంలో రక్షణ విషయంలో అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి రక్షణ విషయంలో యాజమాన్యంతో పాటు కార్మికులు సైతం భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఏరియాలో హెల్మెట్ ధరించిన వారిని మాత్రమే విధులకు అనుమతి ఇవ్వటం మూలంగా ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని అన్నారు. ఓసీపీలలో మట్టి తవ్వకంతో పాటు బొగ్గు ఉత్పత్తి విషయంలో కాంట్రాక్టర్‌లు మరిన్ని పరికరాలను పెంచుటకు ఆదేశాలను ఇచ్చామన్నారు. ప్రతి కార్మికుడు షిఫ్టులో కనీసం ఐదు గంటల పాటు పనిచేయటంతో పాటు ఎస్‌డిఎల్ యంత్రాలు మూడు గంటల పాటు నడవటం వలన ఉత్పత్తిని ఆశించిన మేరకు సాధించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. భూపాలపల్లి ఏరియాలో నాలుగు మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీయటం కోసం ప్రణాళికలను సిద్దం చేస్తున్నామని, ప్రతి రోజు 11 వేల టన్నులు ఉత్పత్తి చేస్తే ఏరియా ముందుకు సాగుతుందన్నారు. ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరగటం మూలంగా భూపాలపల్లి ఏరియా అధిక నష్టాలలో ఉందని, సమస్య నుండి బయట పడాలంటే నూతన ప్రాజెక్టులను ఏర్పాటు చేయటంతో పాటు లక్ష్యంను చేరుకునేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సూచించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న గుత్తేదారుల సరిగా ఉత్పత్తి చేయనందున కొంత మేరకు ఉత్పత్తికి అవరోదం ఏర్పడుతుందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో పరిష్కారమార్గం లభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఏజిఎం రామలింగం, జోతి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, డివైపిఎం శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



**భూపాలపల్లి ఏరియాలో 81 శాతం ఉత్పత్తి...** భూపాలపల్లి ఏరియా సింగరేణి గనులలో గత జూన్ మాసంలో 81 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు కాగా ఆర్థిక సంవత్సరంలో మూడు మాసాలలో 73 శాతం ఉత్పత్తి జరిగింది. ఏరియాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 11.16 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 8.11 లక్షల టన్నులను ఉత్పత్తి చేయటం జరిగింది. కేటికే 1వ గనిలో 80 వేల టన్నులకు గాను 63899, కేటికే 5లో ఒక లక్ష టన్నులకు గాను 55415 కేటికే 6లో 60వేల టన్నులకు గాను 37087, కేటికే 8లో సింగరేణి 45వేల టన్నులకు గాను 36316 ఆఫ్ లోడింగ్‌లో 76వేలకు టన్నులకు గాను 7728 టన్నుల ఉత్పత్తి జరిగింది. కేటికే ఓసీపీ 02లో 3.45 లక్షల టన్నులకు గాను 3.72 లక్షల టన్నులు, కేటికే ఓసీపీ 03లో 4.10 లక్షల టన్నులకు గాను 2.38 ఉత్పత్తి జరిగింది. కాగా జూన్ మాసంలో 3.37 లక్షల టన్నులకు గాను 2.73 లక్షల టన్నులు ఉత్పత్తి నమోదు అయింది.

**సింగరేణిలో...** సింగరేణిలోని అన్ని ఏరియాల్లోని గనులలో గడచిన మూడు మాసాల్లో 102 శాతం ఉత్పత్తి జరుగగా జూన్ మాసంలో 106 శాతం ఉత్పత్తి జరిగింది. సింగరేణిలోని ఇల్లందులో 119, మణుగూరులో 118, శ్రీరాంపూర్ 104, ఆర్జి1లో 107, ఆర్జీ2లో 92 శాతం ఉత్పత్తి జరుగగా, కొత్తగూడెంలో 119, బెల్లంపల్లిలో 127, మందమర్రిలో 97, ఆర్జీ3లో 116, అడ్రియాల ప్రాజెక్టులో 70, భూపాలపల్లిలో 81 శాతం ఉత్పత్తి నమోదు అయింది.

# కేంద్రప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న బీజేపీ నాయకులు

అశ్వాపురం,జులై01,ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ దేశవా ్యప్తంగా నిర్వహిస్తున్న మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ (నా బూత్ శక్తివంతమైనది)కార ్యక్రమాన్ని శనివారం మండలకమిటి ఆధ్వర్యంలో కొమ్ముగూడెం, చవిటిగూడెం, తుర్రంవారిగూడెంలో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ నుండి అడబాల శివ హాజరై బూత్‌లలో పార్టీ పటిష్టత, బూత్‌లలో జరిగే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారామ్ నాయక్, మహబూబాబాద్ పార్లమెంటరీ విస్తారక్ శ్రీనివాసాచారి, మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, మండల కార్యదర్శి కోలా భాస్కర్, ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు, భూక్యా రమేష్, జిన్నక వెంకటరమణ, మురికిపూడి భూమిక, తాటి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జులై 01:



మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ మణుగూరు మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం పోస్టు కార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపారు. ఈ పోస్టు కార్డులను స్థానిక పోస్టాఫీసు నందు పోస్ట్ మాస్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, సీతారాములు, చందు, ముత్తయ్య, శ్రీనివాస్, రాంచందర్, నాగేశ్వరరావు, శ్రీను, దుర్గారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, రంజిత్, సురేందర్, చరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్షలు





(మొదటి పేజీ తరువాయి..)

**- సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రవీణ్య**

**నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త:** గ్రూప్–4 పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షలో నర్సంపేట డివిజన్‌లో 25 సెంటర్లు ఏర్పాటు చేయగా 11500 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్య లక్నెపెల్లి బాలాజీ విద్యా సంస్థలో పరీక్షా సెంటర్‌ను పరిశీలించి అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు ఈస్ట్‌జోన్ డీసీపీ కర్ణాకర్, క్రైమ్ విభాగం డీఎస్పీ మురళీధర్, స్థానిక ఏసీపీ సంపత్‌రావు, సిఐలు, పులి రమేష్, సూర్యప్రసాద్‌లు ఉన్నారు. అనంతరం కలెక్టర్ డివిజన్‌లోని పలు సెంటర్లను సైతం తనిఖీ చేశారు.

# మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి 118 శాతం నమోదు

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి సంస్థ నిర్ధేశించి బొగ్గు లక్ష్యం 9,98,500 లక్షల టన్నులకు గాను 11,79.325లక్షల టన్నులు సాధించామని ఏరియాలో 118 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు జీఎం దుర్గం రాంచందర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితోనే సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపైనే ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గడిచిన మాసంలో 12,00,352 లక్షల టన్నులు బొగ్గు రవాణ చేయడం జరిగిందన్నారు. ఇందులో రైలు ద్వారా 6,73,979 లక్షలు, రోడ్డు మార్గం ద్వారా 4,72,714 లక్షలు, రోప్ వే ద్వారా 53.659 వేలు కోల్ ట్రాన్స్‌పోర్టు జరిగిందన్నారు. అదే విధంగా ఓబీ బర్డెన్ 13.00లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12.63 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. హరితహారంలో భాగంగా మణుగూరు ఏరియాలో 130 హెక్టార్లలో 1.60వేల మొక్కలు నాటనున్నట్లు ఏరియాలోని నర్సరీల్లో 9 లక్షల మొక్కలు సిద్దంగా ఉన్నాయన్నారు. 11వ వేతన ఒప్పదం ప్రకారం పెరిగిన వేతనాలు ఈ నెల ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి. నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, డీజీఎంలు సలగల రమేష్, అనురాధ, డివైసీఎంవో మేరీకుమారి, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మెడికల్ అకాడమీలో డాక్టర్స్‌డే సంబురాలు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

డాక్టర్స్ డేను పురస్కరించుకుని వైద్యుల యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఎంతోమంది విద్యార్థులను డాక్టర్ కోర్సుకు పంపిస్తున్న ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు వినూత్నంగా ర్యాలీ నిరవ్హించారు. డాక్టర్‌లను ప్రశంసిస్తూ ప్లకార్డులు పట్టుకుని ఎన్‌టీఆర్ సర్కిల్ నుండి లకారం ట్యాంకు బండ్ వరకు అకాడమీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రోడ్డులోనే అత్యుత్తమ ఫలితాలలో ఒకే సంవత్సరం 120 మంది విద్యార్థులు దాకా ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్న సంస్థ డాక్టర్ మెడికల్ అకాడమీ అని డాక్టర్స్‌డే సందర్భంగా సంస్థలలో కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌లు రాయల సతీష్‌బాబు, డా. భరణికుమార్‌లు విద్యార్థులకు వైద్యుల యొక్క బాధ్యత, ప్రాముఖ్యతను వివరించారు. సభలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# కొలతలు సరే.. కట్టడం మాటేమిటీ?

**బస్ స్టేషన్ సెంటర్ జంక్షన్ నిర్మాణమేదీ?**
**జంక్షన్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య మాయం!**



**పరకాల– ప్రభాతవార్త**

పరకాల బస్‌స్టేషన్ సెంటర్ వద్ద జంక్షన్ నిర్మాణం పలుమార్లు కొలతలు తీయడానికే పరిమితమైపోయింది. ఏడాది క్రితం పరకాల పట్టణ సుందీరకరణంలో భాగంగా నాలుగు ప్రధాన సెంటర్‌ల వద్ద జంక్షన్‌ల నిర్మాణం లోతట్టు ప్రాంతాలలో నాలాల అభివృద్ధి పనుల కోసం రూ.17 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. అందులో భాగంగా పరకాల హన్మకొండ– భూపాలపల్లి, రూట్ల సెంటర్(అంబేద్కర్ సెంటర్)లో పరకాల బస్‌స్టేషన్ సెంటర్, పరకాల– మొగుళ్లపల్లి– హుజురాబాద్ రూట్లలో సీతారాంపురం క్రాస్ సెంటర్ వద్ద జంక్షన్‌లను నిర్మించాలని నిధులు విడుదల చేశారు. కాగా అబేద్కర్ సెంటర్, మొగుళ్లపల్లి రూటులో విగ్రహాలతో పాటు జంక్షన్‌ల నిర్మాణం చేశారు. అయితే సీతారాంపురం క్రాస్ వద్ద కేవలం విగ్రహ నిర్మాణం మాత్రమే జరిగింది. జంక్షణ్ నిర్మాణానికి ఇంకా చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు. ఇదిలా ఉండగా పరకాల బస్‌స్టేషన్ సెంటర్ వద్ద జంక్షన్ ఏర్పాటుకు పలుమార్లు అధికారులు కొలతలు తీయడంతోనే సరిపెట్టుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎలాంటి సమస్యలకు శ్రీకారం చుట్టలేదని స్థానికులు చెబుతున్నారు. జంక్షన్ నిర్మాణం జరిగితే పట్టణ సుందరీకరణకు దర్పణం పడుతుందని అంటున్నారు. రోడ్డు విశాలంగా మారి ట్రాఫిక్ సమస్య లేకుండా అవుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా పరకాల హుజురాబాద్ హన్మకొండ అంబాల రూట్లలో జంక్షన్ నిర్మాణం వల్ల తోపుడు బండ్ల సమస్య కూడా లేకుండా అవుతుందని అంటున్నారు. అంతేగాకుండా రూట్లలో ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు జగరకుండా అవుతుందని, పాదాచారులకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోతాయని చెబుతున్నారు. కాగా జంక్షన్ పనులు సత్వరమే పూర్తి చేసి ప్రయాణికులక అవస్థలు లేకుండా చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మానవత్వం చాటుతున్న వార్డు సభ్యుడు



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 1 ప్రభాతవార్త :**

డివిజన్‌కేంద్రంలోని ఆరవ వార్డులోని మాచర్ల వెంకటమ్మ అలాగే ఎనిమిదవ వార్డులో దేవరాజుల సమ్మయ్యలు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. ఈసందర్భంగా శనివారం ఆరవ వార్డు సబ్యుడు నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక వేణు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 50కిలోల బియ్యం చొప్పున క్వింటా బియ్యం అందచేశారు. ఇవే కాకుండా గతంలో తన వార్డులో మృతిచెందిన పేదవారి కుటుంబాలకు తనకు తోచిన విధంగా బియ్యం అందచేస్తూ వార్డుసభ్యుడైన వేణు మానవత్వాన్ని చాటుతున్నారు. కార్యక్రమంలో కొలిపాక శంకర్, నీల పరుశరాములు, అనిల్ పాల్గొన్నారు.

## రఘునాథ్‌పల్లి గ్రామాన్ని హనుమకొండలో కలపాలి



**జఫర్‌గడ్, జూలై 1 ప్రభాతవార్త :**

జఫర్గడ్ మండలంలోని రఘునాథ్‌పల్లి గ్రామాన్ని ఐనవోలు మండలానికి మార్చుతో హన్మకొండ జిల్లాలో కలుపాలని గ్రామస్తులు సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డుల ద్వారా ఆదివారం పంపించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా మండలం, గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని ఐనవోలు మండలం హన్మకొండ జిల్లాలో కలుపాలని గ్రామపంచాయతీ నుంచి ర్యాలీ తీయడం జరుగుతుందన్నారు. తరువాత వేయి పోస్టుకార్డులు సీఎంకు పంపించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

**రఘునాథపల్లి, జూలై 1 ప్రభాతవార్త :**

ప్రభుత్వ బడులను కాపాడుకుందాం అని మండల విద్యా నోడల్ అధికారి రఘునందన్ అన్నారు. శనివారం మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శైగకాలసం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అనే ధృఢ సంకల్పం తల్లిదండ్రులకు రావడం పట్ల ఆయన అభినందించారు. తల్లిదండ్రుల కోరికను నెరవేర్చవలసిన బాధ్యత ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుల మీద ఉందన్నారు. పాఠశాలకు కావాల్సిన బెంచీలు, కుర్చీలు, పాఠశాలకు సంబంధించిన అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ శాగ సునీతరాజు మాట్లాడారు. ఉపసర్పంచ్ స్వప్న, ఏదునూరి సమ్మయ్య, శాగరాజు, విద్యాకమిటీ చైర్మన్ మల్లేశ్, కారోబార్ భిక్షపతి, ఓరుగంటి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ ఐక్యతకు వివాదం కల్పించవద్దు



**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**

వామపక్ష కార్మికవర్గ ఐక్యతకు విఘాతం కల్పిస్తూ గొడవలు సృష్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డికి తగదని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం మండలకేంద్రంలో సీఐటీయు హమాలీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండి.మైబు అధ్యక్షత వహించగా ఆయన హాజరై మాట్లాడుతూ 40సంవత్సరాలుగా జనగాం షాప్ అండ్ గ్రీన్ మార్కెట్ హమాలీ యూనియన్ అనుబంధంతో ఉందని అన్నారు. దీని వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆకుల పెంటయ్య స్థాపించిన ఈ యూనియన్‌లో రాజిరెడ్డి చేరి స్వార్థ ప్రయోజనాలకోసం హమాలీ కార్మికులకు మాయమాటలు చెప్పి తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. సీపీఎం నుంచి వెళ్లిపోయి రాజకీయ పార్టీలు మారినంత మాత్రాన జెండా గెద్దేలు ఎలా మారతాయని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు సోమయ్య, సమ్మయ్య, ఎండి.అబ్బాస్, గుంషా, అంజనేయులు, నాగన్న, పరమేశ్, యాకన్న పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఫండ్స్ అందచేత



**చిల్పూర్, జూలై 1 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో జక్కుల సంపత్ ఇటీవల అనారోగ్యం పాలు కాగా ఆయనకు సీఎం సహాయ నిధికింద రూ.31వేల విలువైన చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐలమ్మ, ఎల్లయ్య, ఆకుల కుమార్, పార్టీ నాయకులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోధకాలు వ్యాధి గ్రస్తులకు కిట్ల పంపిణీ

**చిల్పూర్, జూలై 1 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామ సర్పంచ్ ఎదునూరి రవీందర్ ఆధ్వర్యంలో శనివారం బోధకాలు వ్యాధి గ్రస్తులకు ప్రతీరోజు శుభ్రం చేసుకోవడానికి కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో టబ్బు, మగ్గు, సబ్బు,ఇతర వస్తువులు పంపిణీ చేశారు. ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా సర్కారు ఉచిత కంపెనీలు చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌసిక, అధ్యక్షుడు రచ్చ రవి, ఆశ వర్కుర్లు,గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## నేడు పోడు రైతులకు పట్టాల పంపిణి

**నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త**

ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న పోడు రైతులకు పట్టాల పంపిణి కార్యక్రమం నేడు నర్సంపేటలో జరుగనుంది. పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలతో పాటు జిల్లా కలెక్టర్లు కూడా హాజరు కానున్నారు.

## తాపీ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

**నల్లబెల్లి, జులై 1, ప్రభాతవార్త**



నల్లబెల్లి పట్టణ గౌతమి తాపి సంఘం అధ్యక్షునిగా సామల లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు ఖ్యాతం మొగిలి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన తాపీ మేస్త్రీ సంఘం సర్వ సభ్య సమావేశంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా లక్ష్మీనారాయణను ఎన్నుకున్నట్లు ఉపాధ్యక్షునిగా చింత వెంకన్న, కోశాధికారిగా శ్రావణ్, కార్యదర్శిగా ఆలేటి ఐలయ్య, సహకోశాధికారిగా ఉడుత స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కమిటీ సభ్యులుగా శ్రీను, కుమారస్వామి, గాజుల రాజేందర్, రాచర్ల శ్రీను, మద్దబోయిన రాజు, చిమ్మని విశ్వనాథంలను ఎన్నుకున్నారు. సలహాదారులుగా చింతం సారంగం, కొండ్లె రమేష్, ఒద్దుల నర్సయ్యలను నియమించినట్లు ఆయన తెలిపారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

**పర్వతగిరి, జులై 1, ప్రభాతవార్త**



మండంలోని అన్నారం గ్రామంలో ఉరివేసుకొని ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన సంఘన శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వడ్లకొండ ఏకాంతం అనే వ్యక్తి తన భార్య యాకలక్ష్మి తన కూతురు ఇంటికి గత వారం రోజుల క్రితం వెళ్లింది.ఈ క్రమంలో శనివారం ఉదయం ఏకాంతం తన కూతురికి ఫోన్ చేసి తన మరదలైన వడ్లకొండ కవిత నీచంగా తిట్టడం వలన నేను చనిపోతున్నాని ఫోన్ చేసి అనంతరం రేకుల షెడ్డుకు ఉరివేసుకొని మృతిచెందారన్నారు. మృతుని భార్య యాకలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## కౌన్సిలర్ ఇంటిముందే పుడుకుపోయిన డ్రైనేజీ!

**14వ వార్డు ఒక చిత్రం**

**పరకాల– ప్రభాతవార్త**

ఇంటిని చక్కబెట్టిన తర్వాతే ఊరిని చక్కబెట్టు అనేది సామెత. అయితే ఆ కౌన్సిలర్ ఇంటిముందే శిథిలమై సైడ్ కాలువ పూడుకుపోయింది. అయితే తమ ఇండ్లలోని మురికి నీరు బయటికి పోవడానికి ఆ డ్రైనేజిలోనే పూడుకు పోయిన ప్రాంతంలో గుంతలా మట్టి తీసుకొని నీటిని పారకం లేక నిలిచిపోతుంది. ఆయా ప్రాంతంలో దోమలు చేరి వ్యాధులను వ్యాపింప చేస్తున్నాయని మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ పరిధిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ వ్యవస్థలో నల్లాలు ఏర్పాటు చేసిన సమయంలో నిర్మించిన ఆ డ్రైనేజీ ప్రస్తుతం మూసుకుపోయి దశాబ్ధి ఉత్సవాల అభివృద్ధికి తార్కాణంగా దర్శనమిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ వర్షాకాలంలోనైనా కనీసం వరద నీరు ప్రవహించేలా మరమ్మత్తులు చేయాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు. 14వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో డ్రైనేజీలు శిథిల స్థితిలో ఉండడం గమనార్హం.



# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సొంతింటి కలను చిదిమేసిండ్లు

-రికార్డుల్లో నమోదు చేసి రియల్‌గా ఇండ్లు కట్టలే
-రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇండ్ల అవినీతి ఇక్కడే జరిగింది
-పేదోనికి అన్యాయం చేయవద్దనే కేసులు పెట్టని ప్రభుత్వం
-ధన్వాడలో పూరిగుడిసెలే ఎమ్మెల్యే చేసిన అభివృద్ధికి నిదర్శనం
-అభివృద్ధి చేసి చూపే నాయకుడు ఒక్కడే పుట్ట మధూకర్
-జడ్పీ ఛైర్ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ వెల్లడి



**కాటారం, జూలై 1, ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వహయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో పేదలను మోసం చేశారని. పేదోడి సొంతింటి కలను చిదిమేశారని జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. శనివారం కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని రికార్డుల్లో మాత్రమే పేర్లు నమోదు చేసిన రియల్‌గా ఇండ్లు నిర్మించని దుస్థితి కాంగ్రెస్ పాలకులదేనన్నారు. ఎంతోమంది పేదలు తమకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరయ్యాయని కానీ బిల్లులు మాత్రం వాళ్లకు రాలేదన్నారు. పేదల పేర్లతో ఇందిరమ్మ ఇండ్లు మంజూర్ చేసి అట్టి బిల్లులను స్వాహ చేసి పెద్దపెద్ద భవంతులను నిర్మించుకున్నారని ఆరోపించారు. పేదోడి ఆశలపై బంగ్లాలు కట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పాలకులదేనని జడ్పీ ఛైర్ఫర్సన్ దుయ్యబట్టారు. మంథని ఎమ్మెల్యే, మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత ఊరిలోనే ఇదిరమ్మ అవినీతి జరిగిందని అన్నారు. రాష్ట్రంలోనే మంథని నియోజకవర్గంలో ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతి జరిగిందన్నారు. కేవలం ఓట్ల కోసం వచ్చే నాయకులను నమ్మవద్దని, ప్రజలకు పాలకుల పనితీరుపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నదే లక్ష్యమని ఈక్రమంలో తాము పంతుళ్ల అవతారం ఎతామంటూ విమర్శలు చేస్తున్నారని, ప్రజల కోసం ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించేందుకు అవసరమైతే పంతుళ్లుగా మారుతామని, విద్యార్థుల్లా వింటామని వారు ఈసందర్భంగా స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు తులిసేగారి శంకరయ్య, పంతకాని సదువలి, గాలి సదువలి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాటారం వార్త



## రూ.38వేల విలువ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త**
మండంలలోని ఒడితల, దూత్‌పల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన రూ.38వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావుల చేతుల మీదుగా అందజేశారు. వినూత్నంగా లబ్ధిఆరుల ఇండ్లకు వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులి వెంకట్, సాంభలక్ష్మీ, గ్రామ శాఖ అధ్యక్షులు రాజగోపాల్, మేదరి కృష్ణ, నాయకులు వైకుంఠం, రామ్‌చందర్, సురేష్, రాజయ్య, కుమార్, కత్తి సతీష్ గౌడ్, గుండా రవీందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ పోస్టల్ ప్రమాద భీమా చేసుకోవాలి

-అవగాహన కల్పించిన పంచాయతీ కార్యదర్శి నరేష్
-వల్లెంకుంటలో పోస్టల్ ఇన్సూరెన్స్

**మల్హర్‌రావు, జూలై 1, ప్రభాతవార్త**
మండలంలోని వల్లెంకుంట గ్రామంలో టాటా ఏఐజీ సౌజన్యంతో పోస్టల్ ఇన్సూరెన్స్(తపాల శాఖ) కల్పించే ప్రమాద భీమను శనివారం పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందితో పాటు ప్రజలకు తపాలా శాఖ యాక్సిడెంట్ పాలసీ ఇన్సూరెన్స్ పంచాయతీ సిబ్బందికి, ప్రజలకు చేపించి ఇన్సూరెన్స్ పట్ల అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ఆకలి కేకలు పట్టవా..!



-శంకరాంపల్లిలో రేషన్ పరేషాన్..
-3నెలల తరబడి ఇబ్బందుల్లో పేదల కుటుంబాలు
-పూర్తి కోట బియ్యం పోయడం లేదనే వాదన
-అధికారుల తీరుతెన్నుపై ఆకలిదారుల ఆందోళన
-చర్యలు చేపట్టి బియ్యం అందేలా చూడాలని సర్పంచ్ అశోక్ వెల్లడి

**కాటారం, జూలై 1, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని శంకరాంపల్లిలో గత మూడు నెలల తరబడి రేషన్ బియ్యం సక్రమంగా లేక అనేక రకాలుగా పేద, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈవిషయమై అనేసార్లు అధికారుల దృష్టికి తీసుకెల్లిన ఫలితం లేకపోగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు రేషన్ బియ్యం లబ్దిదారులు ప్రకటించారు. ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పేదల ఆకలి తీర్చేలా పౌరసరఫరాల ద్వారా రేషన్ బియ్యాన్ని అందించేలా తగు చర్యలు చేపట్టినా కానీ శంకరాంపల్లిలో మాత్రం అలాంటిదేమి కనిపించకుండా పోయింది. గతంలో రేషన్ డీలర్‌ను పక్కకు పెట్టిన సంఘటన కూడా చోటుచేసుకుందని, అయినను కూడా రేషన్ లబ్దిదారుల విషయంలో ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం పట్ల ప్రజలు ఆకలి కేకలతో శంకరాంపల్లిలో నినాదించారు. ఆకలి కడుపులతో ఏం పాలుపోక ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. ఈవిషయమై జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈనిరసన కార్యక్రమంలో సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, ఉపసర్పంచ్ ముక్కెర రమ్యశ్రీ- తిరుపతి, రేషన్ లబ్దిదారులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

## గ్రామ శాఖ అధ్యక్షునిగా నగేష్

**చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త**



మండలంలోని గోపాలపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నగేష్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు తెలిపారు. ఈమేరకు శనివారం నగేష్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సర్పంచ్ దుప్పటి రజిత-శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.నూతనంగా ఎన్నికైనా రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రవీందర్ రావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు కీసర సురేష్, కాత్రేవుల కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముప్పా విజయ్‌బాబును హత్య చేస్తామంటూ పోస్టర్లు వెలసిన ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు

-సీపీ విష్ణు ఎస్.వారియర్

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :**
ముప్పా విజయ్‌బాబును చేస్తామంటూ పోస్టర్లు వెలిసినట్లు మీడియా, సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని సీపీ విష్ణు ఎస్.వారియర్ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముప్పా విజయ్‌బాబును చంపుతామంటూ పోస్టర్లు వెలిసినట్లు మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలకు, వార్తలకు ఎటువంటి ప్రాథమిక ఆధారాలు పోలీసుల విచారణలో లభించలేదని, అదేవిధంగా ఈ ఘటనపై ఎవరూ కూడా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని పోలీసు కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్దేశ్యపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సామాజిక మాధ్యమాలలో కొందరూ తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గతంలో ఎప్పుడు ముప్పా విజయ్‌బాబుకు ప్రాణహాని ఉందని, అతను కానీ వారి తరుపున కానీ ఎవరు పోలీసులకు ఫిర్యాదు చేసిన సందర్భాలు జిల్లాలో లేవని పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్4 పరీక్ష

-కొయ్యూర్ పోలీసుల పటిష్ట బందోబస్తు



**మల్హర్‌రావు, జూలై 1, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన తాడిచర్లలో శనివారం నిర్వహించిన టిఎస్‌పిఎస్సీ గ్రూప్4 పరీక్షలు కొయ్యూర్ పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసాయి. నిర్ణీత సమయంలోనే అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి చేరుకుని పరీక్షలు రాశారు. కాగా సంబంధిత అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్‌ల ఆధ్వర్యంలో పకడ్బందీగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




# అర్హులైన జర్నలిస్టులందరికీ ఒకే దఫాలో ఇళ్ల స్థలాలు

**- మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ**



ప్రభాతవార్త- హన్మకొండ:

అర్హులైన జర్నలిస్టులందరికి ఒకే దఫలాలో ఇళ్ల స్థలాలు అందించనున్నట్లు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందించాల్సిన ఇళ్ల స్థలాల విషయంపై చర్చించేందుకు సిక్స్ మెన్ కమిటీ సభ్యులు మీడియా అకాడమీ కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. బ్యూరోలు, స్టార్ రిపోర్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు, డెస్కు జర్నలిస్టుతో ఏర్పాటు చేసిన సమావేశాల వివరాలను అల్లం నారాయణకు వివరించారు. రెండు హౌసింగ్ సొసైటీల్లో లేని వర్కింజ్ జర్నలిస్టుల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే విషయంపై వివరంగా చర్చించారు. రెండు హౌసింగ్ సొసైటీల్లో లేని జర్నలిస్టుల జాబితాను వెంటనే తయారు చేయాలని సిక్స్ మెన్ కమిటీని ఆయన సూచించారు. విధి విధానాలను ప్రకటించి రెండు మూడు రోజుల్లోనే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించి ప్రభుత్వానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బిఆర్ లెనిన్, సభ్యులు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కర్యదర్శి సదయ్య, టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, ఏకశీల హౌసింగ్ సొసైటి సలహాదారు అనిల్‌కుమార్ అన్నారు.



## వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలి: సీఎండి

ప్రభాతవార్త- హన్మకొండ:

వర్షాకాలం ఎక్కువగా ప్రమాధాలు చోటుచేసు కునే ఆస్కారం ఉన్నందున విద్యుత్ వినియోగ దారులు జాగ్రత్తలు పాటించాలని ఎన్‌పీడీసీఎల్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. రైతులు, విద్యుత్ వినియో గదారులకు నివారణ సూచనలు అనుసరి ంచాలన్నారు. మీ దగ్గరలో కాని, మీ ఇంట్లోగాని తడి చేతులతో విద్యుత్ పరికరాలను, తీగతలను ముట్టుకోకండి ముఖ్యంగా బట్టలు ఆరేసి దండేం లను విద్యుత్ వైర్లు తాకకుండా చూసు కొండి. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తు న్నప్పుడు/, కురిసినప్పుడు/ తడిసిన విద్యు త్ స్థంబాల స్టేవైరు/ సపోర్టు వైరును తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు, రైతులు, బినియో గదారులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లు, సర్వీస్ వైర్ల పట్ల అప్రమ త్తంగా ఉండాలని వాటిని తకకుండా దూరం గా నడవాల న్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలకు ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 18004250 028కు లేదా 1912కు ఫోన్ చేయాలన్నారు.

## హన్మకొండలో ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషనర్ గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ పేర్కొన్నారు. శనివారం నాడు కలెక్టర్ సెయింగ్ పీటర్స్ హైస్కూల్, గీతాంజలి డిగ్రీ కాలేజిలలో పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్ష నిర్వాహణ తీరు తెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో ప్రశ్నా పత్రాలను తెరిచారా? లేదా ? అన్నది నిర్ధారణ చేసుకున్నారు.

## బిట్స్ పైలాని విద్యార్థుల సమ్మేళనం




ప్రభాతవార్త- హన్మకొండ:

బిట్స్ పైలాని విద్యార్థులు సమ్మేళనం శనివారం పాపాడామ్స్ బ్లూ హోటల్‌లో నిర్వ హించారు. ఈ సమ్మేళనంలో రాకేష్‌రెడ్డి మిత్ర బృందం, బిట్స్ పిలాలో విద్యానభ్యా సించి సమాజంలో వివిధ హోదల్లో సమాజాన్ని ప్రభా వితం చేస్తున్న ప్రతిష్టిత వ్యక్తుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మల్టీ నేషనల్ కంపెనీ లైన క్యాల్‌కోమ్, స్వీగ్గీ, అమేజాన్, ఫేస్‌బుక్, రిబస్ సంస్థల నుండి ప్రతినిధులు, ఆ కంపెనీల్లో ఉన్నత స్థానంల్లో ఉన్న అరవింద్, వికాస్, రాకేష్, ప్రదీప్ ఆశిష్, అవినాష్, కిషోర్, అరవింద్, మాన, అనిల్ సమ్మేళనంలో పాల్గొని రాకేష్ెండ్డికి మద్దతుగా ప్రెస్‌మీట్ నిర్వహిం చారు. అన్ని ఉన్నప్పటికి వరంగల్ వెనకబ డటానికి ప్రధానమైన కారణం విజన్ ఉన్న నాయకత్వం లేకపోవడమే అని అభిప్రాయ పడ్డారు. రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరం గల్ భవిష్యత్‌పై అన్ని కోళాల్లో చర్చించడం జరిగిందన్నారు. సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తున్న స్టార్ట్ అప్ కంపెనీలు వరంగల్ అభివృద్ధిలో పాలుపంచుకోవడంలో మనవంతు కృషి చేస్తాయని తెలిపారు.

## డాక్టర్లు దేవుళ్లతో సమానం




రాయపర్తి, జులై 1, ప్రభాతవార్త

డాక్టర్లు దేవునితో సమానం అని లయన్స్ క్లబ్ నాయకులు బిల్లా సుభాష్‌రెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్లను లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్దన్నపేట ఆధ్వర్యంలో వారు సన్మానించారు. అనంతరం పేదవారికి అరటి పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే నర్సయ్య, లయన్స్‌క్లబ్ నాయకులు సతీష్, సునీల్, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



రాయపర్తి, జులై 1, ప్రభాతవార్త

మండలంలోని జయరాంతండా గ్రామానికి చెందిన స్వతంత్ర్య సమరయోధుడు ఉద్యమకారుడు భూక్యసింగ్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటీసి రంగుకుమార్‌గౌడ్ పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బాల్‌నాయక్‌తండా సర్పంచ్ బానోతు జగన్, ఎంపిటిసి భూక్య గోవింద్‌నాయక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎళ్లస్వామి పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్నవారికి అండగా తెలంగాణ ప్రభుత్వం: చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:

ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి పేదల పాలిటి పెన్నిదిలా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన అనారోగ్యంతో బాదపడుతూ చికిత్స పొందినటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 19మందికి 14,20,000 చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకే సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఆదుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సహాయనిధిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు చెన్నం మధు, నర్సింగారావు, విజయలక్ష్మి, సురేందర్, మానస, రాంప్ర పసాద్, నలబోల సతీష్, కేశవరెడ్డి, సంపత్‌రెడ్డితో పాటు పాల్గొన్నారు.

## పర్వతగిరివాసి షేక్ రెహనాబేగంకి డాక్టరేట్



పర్వతగిరి, జులై 1, ప్రభాతవార్త

కాకతీయ విశ్వవిద్యాలయంలోని వృక్ష శాస్త్ర విభాగంలో షేక్ రెహనా బేగంకు డాక్టో ంట్ ప్రధానం చేసినట్లు పరీక్ష నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ప్రకటిం చారు. రెహనా వృక్ష శాస్త్రంలోని ప్రొఫెసర్ ఎం.సురేఖ పర్యవేక్షణలో తన సిదాంధంత గ్రంథం అయిన స్టడీస్ ఆన్ డైవర్సిటీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ అర్బాస్కులర్ మైకోరైజల్ ఫంగీ ఇన్ వేస్ట్ ల్యాండ్స్ ఆఫ్ కోల్ మైన్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపైన తన పరిశోధనలు పూర్తి చేశారు. అంతేకాకండా యూరప్‌లోని హంగేరిలో సెంట్ ఇస్తవాన్ యూనివర్శిటీలో పరిశోధన పూర్తి చేసుకోని పలు అంతర్జాతీయ మాధ్యమాలలో పరిశోధన పత్రాలను ప్రచురించారు. రెహనా వరంగల్‌లోని పర్వతగిరి గ్రామానికి చెందినవారు. భర్త షేక్ హుస్సేన్ పంచాయితీ కార్యదర్శిగా విదులు నిర్వర్తిస్తున్నారు. తన పరిశోధనలను ఆలాగే కొనసాగిస్తూ వ్యవసాయ రంగంలో తన పరిశోధన ఫలితాలను రైతుల అభివృద్ధికి తోడ్పడేలా చేయడమే లక్ష్యంగా పేర్కొన్నారు. దీనికి గానూ రెహనాను వృక్షశాస్త్ర అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## పర్వతగిరిలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం

పర్వతగిరి, జులై 1, ప్రభాతవార్త



మేరా బూత్ సబ్ సే మాజ్బూత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపిని నిర్వహించి అల్పకాలిక విస్తరక్ విచ్చేసిన చంద్రశేఖర్‌తో పాటు ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పర్వతగిరి పట్టణ కేంద్రంలో బూత్లో ఇంటింటికి తిరుగుతూ భారత ప్రధాని నరేంద్రమోదీగారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్, బోగ సుధాకర్, మండల ఉపాధ్యక్షులు వినోద్, ఆడెపు ప్రభాకర్, బండి సతీష్, సీనియర్ గూడెల్లి ప్రభాకర్, శక్తి కేంద్ర ఇంచార్జి బొమ్మెర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యం

**- మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పెద్ది**

**నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను బాగు చేసి వారి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు అన్నారు. నర్సంపేటలో జిల్లా ఆసుపత్రికి అనుసంధానంగా రూపాయలు కోటి 20లక్షలతో నిర్మించిన టి- డయగ్నస్టిక్ హబ్ కేంద్రాన్ని శనివారం వీరిద్దరు వర్చువల్ పద్దతిలో ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న తరుణంలో వైద్య రంగంలో కూడా వినూత్నమైన మార్పులు తీసుకొచ్చి పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడటం కోసం ప్రభుత్వ వైద్యాన్ని ఉంచితంగా అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య హబ్‌గా తయారు చేస్తున్నారన్నారు. టి-హబ్ ద్వారా 135 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.



ఇట్టి అవకాశాలను ఈ ప్రాంత ప్రజలు సద్వి నియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీ హబ్‌తో వైద్యం మరింత అందుబాటులోకి వస్తుందని ఉచితంగా నిర్వహించే వైద్య పరీక్షలతో ప్రజలు వైద్య ఖర్చుల నుండి ఎంతో ఉపశమనం పొందనున్నారన్నారు. ఇంతకు ముందే రూపాయలు 70 కోట్లతో 250 పడకల జిల్లా ఆసుపత్రి రూపాయలు 30 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం, రూపాయలు 6 కోట్లతో 49 పల్లె బస్తీ దావఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల వైద్య అవసరాలను గుర్తించి అన్ని రకాల సదుపాయాలతో కూడిన ఇన్‌ప్రాస్ట్రక్చర్ అండ్ మెడికల్ ఇక్విప్‌మెంట్స్‌ను ఏర్పాటు చేసి అన్ని విధాలుగా సహకరిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఈ నియోజకవర్గం ఎంతో రుణపడి ఉంటుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు పోయి లక్షల రూపాయలు ఖర్చు చేసుకునే బదులు ప్రభుత్వ వైద్యాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా త్వరలోనే నర్సంపేటకు మెడికల్ కాలేజి నర్సింగ్ కళాశాలలు కూడా వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ డే ను పురస్కరించుకొని ఎమ్మెల్యే పట్టణంలోని పలువురు డాక్టర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఆసుపత్రి సూపరిండెంట్ గోపాల్, మనోజ్‌లాల్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రశాంతంగా కొనసాగిన గ్రూప్-4 పరీక్షలు



**చెన్నారావుపేట, జులై 1, ప్రభాతవార్త**

గ్రూప్-4 పరీక్షలు మండలంలో శనివారం ప్రశాంతంగా కొనసాగాయి. టిఎస్‌పీఎస్సి ద్వారా గ్రూప్-4 పరీక్షల కోసం మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల, అమీనాబాద్‌లోని మోడల్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయగా పోలీస్ బందోబస్తు కొనసాగించారు. ఉదయం 9.30కు పరీక్షా కేంద్రాలకు అనుమతించారు. అదే సమయంలో పోలీస్ సిబ్బంది, పరీక్షల సిబ్బంది అభ్యర్థులను పూర్తిగా తనిఖీ చేసి ఎలాంటి ఇతర వస్తువులు లేకుండా లోనికి పంపించారు. జయముఖి పరిక్షా కేంద్రంలో 480మంది అభ్యర్థులకు గాను 372మంది అభ్యర్థులు పరిక్షకు హాజరైనట్లు పరిక్షల అధికారి డిప్యూటి తహసీల్దార్ మధుసూదన్ పేర్కొన్నారు. అలాగే అమీనాబాద్ పరీక్షా కేంద్రంలో 336మంది అభ్యర్థులకు 77 శాతం విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. మొత్తానికి మండలంలోని రెండు కేంద్రాల్లో గ్రూప్4 పరీక్షలు సాఫీగా కొనసాగాయి.

# ఉద్యమకారుడు మృతిచెందడం విచారకరం

**చెన్నారావుపేట, జులై 1, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారుడు కవి, గాయకుడు అకాల మరణం చెందడం విచారకరమని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ అకాల మృతిపట్ల వారు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గాయకుడు చిన్న వయసులో మరణించడం ఎంతో బాదాకరమన్నారు. అతని యొక్క ప్రతిభను గుర్తించిన ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయిలో పదవిని ఇచ్చి గుర్తింపు తెచ్చాడన్నారు. అలాంటి వ్యక్తి మరణం ఎంతో లోటన్నారు. ఈ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు జడ్పికోఆప్షన్ సభ్యులు



ఎండి.రఫి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుల స్వామి, మండ పార్టీ ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, ఉపసర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్, బర్ల దేవదాసు, కొంకటి రమేష్, కందిక సునిల్, పరకాల కొమురయ్య, నర్మెట్ట యాదగిరి, కౌడగాని రాజవీరు, కల్లెపు నర్సయ్య, కందకట్ల రాజారాం, సాదు నర్సింగరావు, ఐలయ్య, యూత్ అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, జులై 1, ప్రభాతవార్త**

జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది, వైద్యాధికారిని డా.సరోజతో పాటు పల్లె దావఖాన వైద్యులను శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. సందర్భంగా వైద్యాధికారిని వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రామ్యేల్, సువార్త, ప్రేమలత, స్టాఫ్‌నర్సులు స్వరూప, హేమ, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం



**నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త**

ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడం లేదని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి విమర్శించారు. శనివారం పిడిఎస్‌యు నర్సంపేట డివిజన్ ముఖ్య కార్య కర్తల సమావేశం ఆబర్ల విక్రమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిబంధనలకు విరుద్దంగా అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విస్మయం. శ్రీచైతన్య, నారాయణ, ఎస్ఆర్‌తో పాటు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన అనేక ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను యాజమాన్యలను మోసం చేస్తున్నాయన్నారు. ఇంత యధేచ్చగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలో పోడి చేస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి, అధికారులు ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఈ నెల 5న డీఈవో ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, సహాయ కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి రవి, డివిజన్ కమిటీ సభ్యులు అజిత్, శివ, నవీన్, ప్రశాంత్, పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**దుగ్గొండి, జులై 1, ప్రభాతవార్త**



ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో శనివారం ముదిరాజ్‌ల కమ్యూనిటీ హాల్ నిర్మాణ భవనంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే రోజుల్లో ముదిరాజ్‌లందరు ఐక్యమత్యంలో ముందుకు సాగుతూ హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ముదిరాజ్ భవనాన్ని గోగుల రాణాప్రతాప్‌రెడ్డి నిర్మాణం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, వరంగల్ ముదిరాజ్ మహాసభ అద్యక్షులు పొన్నం మొగిళి, మంద బిక్షపతి, పల్లె రమేష్, ఉపసర్పంచ్ నేదూరి రాజేందర్, బూసాని రమేష్, కృష్ణంరాజు, చొప్పరి సాంబయ్య, మేర్గు రవి తదితరులు పాల్గొన్నారు.

## సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

**చెన్నారావుపేట, జులై 1, ప్రభాతవార్త**



ఐఐటిలో సీటు సాధించిన విద్యార్థి స్థానిక సిద్దార్థ గురుకులంలో శనివారం సన్మానించారు. గురుకుల విద్యాలయంలో పదో తరగతి పూర్తి చేసిన భూక్య మాయావతి అనే విద్యార్థినిని జాతీయ స్థాయి అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ప్రతిభ చాటు కుంది. ఈ మేరకు పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ యూనివర్సిటీలో ఐఐటి సీటు సాధించింది. ఈ మేరకు గురుకులం కరస్పాండెంట్ కంది గోపాల్‌రెడ్డి అట్టి విద్యార్థినిని శాలువా కప్పి సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఇదే లక్ష్యంతో ముందుకు వెళితే మరిన్ని విజయాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, వల్ల వేణు, పవన్‌కుమార్, విష్ణు, అర్లయ్య తదితరులు ఉన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ ప్రోగ్రాం ప్రారంభించిన ప్రధాని

**♦ఈ నెల 3 నుండి పాఠశాలల్లో స్క్రీనింగ్ టెస్టులు ♦ములుగు జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య**



**ములుగు, జూలై 1, ప్రభాతవార్త :** సికిల్ సెల్ స్రీనింగ్ ప్రోగ్రాంను ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం ప్రారంభించారు. ములుగు జిల్లాలో డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో 51 హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు వీక్షించారు. జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య జాకారం హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నుండి డా. అమూల్య, జడ్పీటీసీ సకినాల భవాని, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ రక్తహీనతకు కారణమైన సికిల్ సెల్ వ్యాధితో బాధపడే వారు కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు కలిగి ఉంటారని అన్నారు. ఈ వ్యాధికి ప్రపంచలో కేవలం మూడు రకాల చికిత్సలు ఉన్నాయని, హైడ్రాక్సి యూరియా, రక్తమార్పిడి, ఎముకలోని మూలుగ మార్పిడని ఇవి చాలా ఖరీదైనవని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలలో అవగాహన మరియు వడపోత పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్యశాఖ ను ఆదేశించారని అన్నారు. ఈ నెల 3 వ తేదీ నుండి సోమవారం నుండి బుధ, శనివారాలు మినహా నాలుగు రోజులు పనిదినాలలో మొదటగా పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు 45 బృందాలతో పరీక్షలు చేయనున్నారని డా. అప్పయ్య వివరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు.

# రేడియాలజి హబ్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్

**ప్రజారోగ్యంపై సిఎం కేసిఆర్ ప్రత్యేక శ్రద్ధ**

**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**



**ములుగు, జూలై 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో రేడియాజి హబ్‌ను ములుగు అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు ములుగు జిల్లాను ప్రకటించి మొదట హెల్త్ ప్రొఫైల్‌కు ఎంపిక చేసి, మెడికల్ కాలేజిని మంజూరు చేశారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పేద బిడ్డలకు ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. జిల్లా వాసులు అందరి ఆరోగ్యం కోసం ఆలోచన చేసి రేడియాలజీ హబ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె సిఎం కేసిఆర్‌కు, ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు, ఐటి శాఖ మంత్రి కేటిఆర్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలి

**ఉద్యోగ సంఘాల జేపీసీ నాయకులు**



**ములుగు, జూలై 1, ప్రభాతవార్త :** ఉద్యోగుల న్యాయపరమైన హక్కు అయినటువంటి పీఆర్సీ సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఉద్యోగ సంఘాల జేపీసీ కన్వీనర్ మడుగురి నాగేశ్వర్ రావు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శనివారం ఉద్యోగ సంఘాల జేపీసీ నాయకులు బర్మావత్ శ్రీనివాస్ (పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు), గుల్లగట్టు సంజీవ (టిఈపి జిల్లా అధ్యక్షులు), ఎళ్ల మధుసూదన్ (ఎస్టీయు జిల్లా అధ్యక్షులు), హట్కార్ సమ్మయ్య (టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు), జనగాం బాబురావు (ఎస్సీ,ఎస్టీ యుఎస్‌టిఎస్), సర్వర్ అహ్మద్ (టిటియు జిల్లా అధ్యక్షులు), అన్నవరం రవికాంత్ (సిపిఎస్ జిల్లా అధ్యక్షులు), అంగోతు రాజు (పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు), కలాలి మొగిలి (టిఈపి కోశాధికారి), పాడియా కుమార్ (సీఆర్టీయు జిల్లా అధ్యక్షులు), మక్కుల పాపా (మీస్సా జిల్లా ప్రధాన కార్యదర్శి)లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మోచేతి నీళ్ల తాగే సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జూలై 1, 2023 నుండి కొత్త పీఆర్సీ అమలు లోకి రావాల్సి ఉందని, కమిటీని వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, పెండింగ్ డీఏలు చెల్లించాలని,పెండింగ్ బిల్లులు చెల్లింపులు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సూరిబాబు ఆశయాల కోసం పాటుపడతాం

**తెదాపా నాయకులు ఆత్మకూరి పట్టాభిరామరావు**



**వెంకటాపురం (నూగూరు),జూలై01,ప్రభాతవార్త:** దివంగత టిడిపి సీనియర్ నాయకులు అత్మకూరి సూర్యప్రకాశరావు (సూరిబాబు) 20వ వర్ధంతి పురస్కరించుకోని వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి కుటుంబసభ్యులు,పార్టీనాయకులు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ ఈప్రాంతంలో బలోపేతం చేయడానికి,గ్రామాల్లోని నిరుపేదలకు సంక్షేమం అందించేందుకు అయన చేసిన కృషిని నాయకులు గుర్తుచేసుకున్నారు.ఈసందర్భంగా తెదాపా రైతుసంఘం రాష్ట్రనాయకులు అత్మకూరి పట్టాభిరామారావు మాట్లాడుతూ దివంగత నాయకులు సూరిబాబు ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని మారుమూల గ్రామల్లో ఉన్న వారికి కూడా సంక్షేమ ఫలాలు అందించేందుకు పూర్వం రోజుల్లోనే ఈప్రాంతంలో అయన చేసిన కృషి వెలకట్టలేనిది అని భౌతికంగా మన వద్ద లేకపోయిన అయన కోరుకున్న సమాజం కోసం అందరు పనిచేయాలన్నారు.అనంతరం పేదలకు దుస్తులు,నగదు,పళ్ళు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో అయన సతీమణి రత్నప్రభ,కూమార్తె మేఘన,సూర్య,కూసం సాంబశివరావు, మన్యం సుధకర్,ధనపనేని వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఎక్కడ వేతనం తీసుకుంటే అక్కడే పనిచేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కోయిల బాలు**



**ములుగు, జూలై 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా మంగపేట మండలంలో కొంతమంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌కు ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కోయిల బాలు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎక్కడ వేతనం తీసుకుంటే అక్కడే పనిచేయాలని ఆయన తెలిపారు. యుపిఎస్ ఎకే మల్లారం, పిఎస్ ఎస్టీ కాలనీ ఏకి మల్లారం, యుపిఎస్ కత్తిగూడెం, యుపిఎస్ దోమడ, పిఎస్ దేవనగరం, పిఎస్ చింతకుంట పాఠశాలల్లోని కొ ంతమంది ఉపాధ్యాయులు ఇప్పటికే సెలవులు పెడుతున్నారని అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుల కారణంగా నిరుపేద విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు ఎక్కడ వేతనం తీసుకుంటే అక్కడే పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్లను ప్రశ్నిస్తే మాకేం తెలియదని చెబుతూ దాటవేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి తేజ, స్వామి, శివ కేశవ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**నియజకవర్గ అధ్యక్షుడు ధనపనేని వెంకటేశ్వర్లు**

**వెంకటాపురం(నూగూరు),జూలై01,ప్రభాతవార్త:** తెలంగాణంలో నివసించే మున్నురుకాపులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాల ద్వారా ముఖ్యమంత్రి కేసియర్ దృష్టికి తీసుకువెళ్ళేందుకు శనివారం నాడు ఉత్తరాలను పోస్టు చేశారు.ఈసందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు ధనపనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో నలభైలక్షల పైచిలుకు మున్నురుకాపులు ఉన్నారని వారికి ఆర్థికంగా చేయూతను అందించేందుకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు జనాభ ప్రాతిపదికన సంక్షమం అందే విధంగా చూడలని డిమాండ్ చేశారు రాజకీయంగా ఇంతవరకు ఓటుబ్యాంక్‌గానే పరిగణించారు అని మున్నరుకాపుల్లో కూడా పేద,మధ్యతరగతి కుటుంబాలు ఉన్నాయి అని వారికి ఆర్థికంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు జక్కుల శ్యాంసుందర్,జక్కుల సమ్మయ్య,ధనపనేని నాగరాజు,దాసరి నారాయణ,జోన్నల నాగేశ్వరావు,పడాల రమేష్,గార్లపాటి రవి,బేతంచర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజుల బకాయిలు విడుదల చేయాలని వినతి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ తదితర కాలేజీ కోర్సులు చదివే 14లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు 5వేల కోట్లు విడుదల చేయాలని, పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్ రెండురెట్లు పెంచాలని జనగామ బీసీ సంక్షేమసంఘం యూత్ అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజన పిలుపునిచ్చారు. ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడికి గురిచేస్తున్నారని, క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారని, అంతేగాక కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని మూలంగా డిగ్రీ, పీజీ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఫీజులు రాకపోవడంతో చదువుకోవడం ఇబ్బందిగా తయారైందని, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. చదువు ద్వారా పేద కులాల్లో చైతన్యం పెరిగి రాజ్యాధికారం దశగా ఉద్యమాలు వస్తాయని భయపడుతున్నారన్నారు. విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమ్‌ను పునరుద్ధరించాలని కోరారు. పదివేల ర్యాంకు వరకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ మిగతా బ్యాలెన్స్ కట్టలేక చాలామంది చదువులు మానేస్తున్నారని అని, మొత్తం ఫీజు మంజూరు చేయాలని కోరారు. అలాగే పెరిగిన ధరల ప్రకారం కాలేజీ విద్యార్థుల మెస్‌చార్జీలు, ఇంటర్ డిగ్రీ వారికి సంవత్సరానికి రూ.5500 నుంచి 20వేలకు, ఇంజనీరింగ్ పీజీ కోర్సుల వారికి రూ.6500నుంచి 20వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా బీసీ నాయకులు పండగ అశోకన, చింతకింది హరీష్, దాసరి అశోక్, కడకంచి కరుణాకర్, విద్యార్థులు, వంగాల శ్రీకాంత్, చెవ్వరమేష్, కార్తిక్, రాకేష్ పాల్గొన్నారు.

## భాజపాను సంస్థాగతంగా బలోపేతం చేయాలి



**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**
భారతీయ జనతాపార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలాగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శనివారం మండలంలోని వావిలాల గ్రామంలో జరిగిన బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి కేంద్ర పార్టీ వివిధ రాష్ట్రాల నుంచి పూర్తి స్థాయి కార్యర్తలుగా అనేకమంది వచ్చి దానిలో భాగంగా పాలకుర్తికి కూడా కన్యాకుమారి జిల్లానుంచి వచ్చిన కన్నల్ విష్ణు బాలచంద్రుడు వచ్చారని రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి తీసుకరావడానికి ప్రతీ కార్యకర్త సైనికుడి వలే పనిచేసి ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, నాయకులు విజయ్, మహేందర్, శ్రీకాంత్, సతీష్‌కుమార్, సుమిత్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే



**రఘునాథపల్లి, జూలై 1 ప్రభాతవార్త :**
లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ నూతన అధ్యక్షులు పండి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్ డే సందర్భంగా శనివారం స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్లను సన్మానించారు. పీహెచ్‌లో రోగులకు పంపిణీ చేశారు. అనంతరం విజయదుర్గా మాత ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా క్లబ్‌లో నూతన సభ్యులు మణిరాజ్, కర్ణాకర్‌లు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ పూర్వ అధ్యక్షులు కూరెళ్ల ఉపేందర్ గుప్తా, సీనియర్ లయన్ శంకరయ్య, కందుల అనిల్‌కుమార్, లక్ష్మణ్, క్లబ్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కె.ప్రదీప్, కె.రాజు, నవీన్‌కుమార్, బచ్చు శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**చిల్పూర్, జూలై 1 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని వెంకన్న సన్నిధిలో శనివారం వారకళ్యాణంను వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అర్చకులు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు. వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారి కళ్యాణం అనంతరం హన్మకొండ వాస్తవ్యులు గంట ఇవ్వన్‌రెడ్డి భరత్‌రెడ్డి, ఆలేఖ్యరెడ్డి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లౌకిక, వామపక్ష శక్తులు ఏకం కావాలి




**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ గెలిస్తే భారతరాజ్యాంగాన్ని రద్దుచేస్తుందని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గీతకార్మిక భవనంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రొయ్యల రాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని, మోడీ, షా నాయకత్వంలో ఫాసిస్టు ప్రభుత్వం క్రూరమైన చట్టాలను అమలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతుని అమలు చేయాలన్న సంకల్పంతో మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీని ఓడించడానికి రాష్ట్రంలో బీజేపీ దాని మిత్రులను ఓడించడానికి తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, కుమార్, శ్రీనివాస్, సుదర్శన్, వీరు, మారెపల్లి, మల్లేశ్, అనంతోజు రజిత పార్టీనాయకులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన సీఎం కేసీఆర్



**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ ఇచ్చినటువంటి హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నాడని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ బంద్రు శోభరాణి విమర్శించారు. శనివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభ సమన్వయ సమావేశానికి హనుమాండ్ల ఝాన్సీరాణి శోభారాణి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం వస్తే బతుకుతులు బాగుపడతాయని అనుకున్న ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని ఆమె అన్నారు. తెలంగాణ వచ్చాక కేవలం కేసీఆర్ కుటుంబం బాగుపడిందని ఆమె విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ధరని పోర్టల్ రద్దు, యువతకు నిరుద్యోగులకు, అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబానికి అన్ని పదవులు వచ్చాయని ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తప్ప ఏం లేవని ఆమె అన్నారు. తెలంగాణలో దుర్మార్గమైన పరిపాలన దొరల గడీలపాలన సాగుతుందని విమర్శించారు. ఎన్నారై ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, గిరగాని కుమారస్వామి, ప్రభాకర్, కృష్ణమూరినత, సురేష్, వెంకన్న, భాస్కర్ మణెమ్మ, జలగం కుమార్, బక్కపుల్లయ్య, హేమలత నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో జడ్జి పూజలు



**పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జనగామ జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి సుచరిత శనివారం కుటుంబ సభ్యులతో కలిసి సోమేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష్మీనరసింహస్వామికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# సమస్యల వలయంలో వరంగల్ చింతల్ బస్తీ

**● బస్తీ నిద్రలో బయట పడుతున్న కాలనీల సమస్యలు ● పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలకు కరువైన కనీస సౌకర్యాలు ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ జులై1 ప్రభాతవార్త:**
ప్రత్యేక రాజపరిపాలన సాగించిన ఖిల వరంగల్ కోటలో భాగమైన చింతల్ ప్రాంతం 36వ డివిజన్లో ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యలు తాండవం చేస్తున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. బస్తీ నిద్రలో భాగంగా ఆదివారం ఖిలా వరంగల్ ప్రాంతంలోని 36వ డివిజన్ బిజెపి జిల్లా ఐటి సోషల్ మిడియా కన్వీనర్ ఆడెపు వేంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బూతు అధ్యక్షులు ముఖ్య కార్యకర్తల ఇండ్లలోకి వెళ్లి వారి కుటుంబాలను కలిసి ప్రజల ఎదురుకుంటున్న స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. డివిజన్లోని బూత్ నాయకుల పటిష్టత స్థానిక సమస్యల పరిష్కారం కొరకు చేపడుతునన్న బస్తీ నిద్రతో ప్రజల్లో మంచి స్పందన వస్తుందని అన్నారు. నీటి సమస్య, ఇష్టానుసారంగా వస్తున్న విద్యుత్ ఎప్పుడో కాని తొలగించని డ్రైనేజితో దోమల విహారం ఉందని అన్నారు. బిఆరెస్ పార్టీ నాయకులే వి.ఆర్.ఓ లుగా చలామణి అవుతు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఎలక్షన్ల సమయంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే చింతల్ ప్రాంతాన్ని దత్తత తీసుకుంటానని కేవలం ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికే మాత్రమే అన్నటుగా వ్యవహారం కనిపిస్తుంది. డివిజన్ కార్పొరేటర్ ప్రస్తుతం డిప్యూటీ మేయర్ గా ఉండి కూడా ఇలాంటి భూకబ్జా దారులకు వత్తాసు పలకడం చాలా బాధాకరం. చింతల్ ప్రాంతంలో ఈ రోజు వరకు ఒక ప్రభుత్వ పాఠశాల, ప్రాధమిక వైద్యచికిత్స కేంద్రం, ఓవర్ హెడ్



టాంక్, ప్రభుత్వ కమ్యూనిటీ హాల్, పబ్లిక్ పార్క్ లేదు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వానికి సంబంధించి ఎటువంటి లాండ్ అలోకేట్ చేయలేదు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి సంభందించిన ఏఒక్క భవన నిర్మాణం జరగలేదు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుస్సా శ్రీధర్, జోగురాజేంద్రప్రసాద్, డివిజన్ ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ జోగు మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాత యాత్రకు వరంగల్ పద్మశాలీలు



**వరంగల్ జులై1 ప్రభాతవార్త:**
వరంగల్ నగరంలోని శివనగర్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో 400 మంది సభ్యులు ఒరిస్సా, ఆలయానికి శనివారం రైలు మార్గం ద్వారా బయలు దేరారు. ఈ సందర్భంగా సంఘీభావంగా రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, నాయకులు వోడ్నాల నరేందర్, గోరంటల రాజు, బాసాని శ్రీనివాస్, తదితరులు సంఘ కమిటీనీ కలిసి శుభాకారంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బుదారపు భాస్కర్, ఆడెపు శ్యామ్, చింతల సోమేశ్వర్, వలుసారాజమల్లు, గణేష్, మాచన శ్రీధర్, శామంతుల కిరణ్, శ్రీధర్, వడ్డెపెల్లి సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఐక్యత చాటాలి




**కార్పొరేషన్ కొరకు సమిష్టిగా పోరాడుదాం**

**- రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్**

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మున్నూరు కాపు కార్పొరేషన్ గురించి పోస్ట్ కార్డు ఉత్తరాలు ప్రారంభించారు. వరంగల్ ఉదయం 11గంటలకు భద్రకాళి అమ్మవారి దర్శనం అనంతరం పోస్ట్ కార్డు అమ్మవారి పాదాల చెంత పెట్టిన తర్వాత తిరిగి తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ఇంటికి చేరుకొని భోజనం అనంతరం తూర్పు నియోజకవర్గ సంబంధించిన అధ్యక్షత కార్యదర్శులు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా మున్నూరు కాపు కులస్తులు ఉన్నారు. వారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చిన ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటాను వారికి ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధం అని చెప్పారు. రాభోయే రోజుల్లో తూర్పు నియోజకవర్గంలో మళ్లీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టితో గెలిపిస్తామని అక్కడికి వచ్చిన కుల బంధువులు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య కూడా తెలియజేయడం జరిగింది. మున్నూరుకాపు కార్పొరేషన్కు తాను ఎల్లవేళలా నా యొక్క సహాయ సహకారాలు అందిస్తూ నాతో పాటు ఉన్న మున్నూరు కాపు ఎమ్మెల్యేలు, ఎంపీలను చైర్మన్లను అందరిని కలుపుకొని కేసిఆర్ కేటిఆర్తో చర్చించి త్వరలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు యడానికి ఎల్లవేళలా మన సహకారాలు అందిస్తానని అన్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులకు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 50లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపు 9మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. రానున్న రోజుల్లో మరి వీరి సంఖ్యను మరింత పెంచుకొని మనం మున్నూరు కాపు సత్తా చాటా అని తెలియజేయడం జరిగింది. అదే క్రమంలో త్వరలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుందాం మన యొక్క మున్నూరు కాపుల ఐక్యత పెంచుకోవాలని కోరారు. అలాగే ప్రతి ఒక్క జిల్లాలో మున్నూరు కాపు భవనాలను నిర్మించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, హైదరాబాద్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి కుమార్, స్వామి, తూర్పు కోఆర్డినేటర్, పోతు కుమారస్వామి, పశ్చిమ కోఆర్డినేటర్ కునుకుంట్ల రవి, కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్లు వివిధ డివిజన్ అద్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీభద్రకాళి శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నరేందర్‌వాణి దంపతులు

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**
వరంగల్ మహానగరంలోని శ్రీభద్రకాళి శాకంభరీ మహోత్సవాల్లో భాగంగా భద్రకాళీ అమ్మవారిని శనివారం ఉదయం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం బట్టలబజార్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె నవీన్ కల్పనతో కలిసి ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవెంకటేశ్వరస్వామి భద్రకాళి అమ్మవారి ఆశిస్సులతో నియోజకవర్గ జిల్లా, రాష్ట్ర ప్రజలు బాగుండాలని అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాన అర్చకులు, ఆలయ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ**



**వరంగల్ జులై1 ప్రభాతవార్త:**
జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజిపేట వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.చల్లా మధుసూదన్, డా.గోపాల్ రావు, డా.పద్మశ్రీలను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కాజీపేట వెంకటరమణ చేతుల మీదుగా కెక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం డా.వెంకటరమణ మాట్లాడుతూ వైద్యుడు కనిపించని దేవుళ్ళతో సమానం. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైద్యులు ఎంతో మానసిక ఒత్తిడితో తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని వైద్యులను కొనియాడారు. కోవిడ్ కష్ట కాలంలో వైద్యులు అందించిన సేవలు మరవలేనివని, ఈ సందర్భంగా వైర్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాలకుర్తి సదానందం, మాడిశెట్టి శ్రీనివాస్, బత్తిని సుదర్శన్ గౌడ్, ప్రతాప గిరి ప్రసాద్, రజనీకాంత్, అంజద్ అలీ, విజయలక్ష్మీ. విజయ, మేరీ, మనోజ, సరిత, త్రివేణి, రాధిక, వెంకన్న, నాగరాజు, రాజ్ కుమార్. పృథ్వి, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మోదీ స్టిక్కర్

**పరకాల, జులై 1, ప్రభాతవార్త**




ఇంటింటికి మోడీ స్టిక్కర్‌ను అంటించనున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తెలిపారు. మేరా బూత్ సభ్ సే మజ్‌బూత్‌లో భాగంగా శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరకాల, నడికూడ మండలాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మొలుగూరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలనలో చేసిన కార్యక్రమాల కరపత్రాలను అందజేసి, ఇంటింటికి మోడి స్టిక్కర్ అతికిస్తూ వారిచేత మిస్డ్‌కాల్ ఇప్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, డా.సిరంగి సంతోష్‌కుమార్, గుజ్జ సత్యనారాయణరావు, అల్పకాలిక విస్తారక్ విశాఖ జిల్లా కార్యదర్శి కొప్పిశెట్టి శంకర్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, నడికూడ మండలాధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, పట్టణ ఇంచార్జి మేకల రాజువీరు, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, సీనియర్ నాయకులు మారేడుగొండ భాస్కరాచారి, దూబాసి వెంకటస్వామి, సోషల్‌మీడియా కో కన్వీనర్ మెంతుల సురేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, మరాటి నర్సింగు, వెలిశెట్టి రాజేష్, బలబద్ర రాజు, బండారి కృష్ణ, మంద రామేశ్వర్, కానుగుల గోపి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

*కోదాడ రూరల్, జులై 1, ప్రభాతవార్త:*



అంతర్జాతీయ సహకారదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము కాపుగల్లు నందు సంఘ చైర్మన్ నంబూరి సూర్యం సహకార జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘం డైరక్టర్లు నల్లూరి రమేష్, ముత్తవరపు వీరయ్య, మరియు రైతులు నంబూరి లక్ష్మయ్య, రాజు వెంకటేశ్వరరావు లక్ష్మి నర్సయ్య, సీతారాములు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యయే ప్రగతికి సోపానం

### బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**నాగార్జునసాగర్, జులై 1, ప్రభాతవార్త:**

విద్యతోనే సమసమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నాగార్జున సాగర్‌లో గల పైలాన్ కాలనీ ప్రభుత్వ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 22 మంది విద్యార్థులకు ఆయన స్కూల్ బ్యాగులు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని అన్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు విక్రమ్, 5వ వార్డు కౌన్సిలర్ రమేష్, నాని, అంకమ్మ, రాజు,గిరి, బుజ్జి, విష్ణు, మంద కిషోర్, మైనంపల్లి రమణ, మురళి, తిరుమలగిరి సాగర్ మండలం వైస్ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, బుర్రి రామిరెడ్డి, కొంపల్లి ముస్తఫ, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, సుంకిశాల సర్పంచ్ కెళావత్ జ్యోతి రామకృష్ణ (సర్పంచ్), శ్రీనాథ్, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

# కెసిఆర్ అనాధలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

*కోదాడ రూరల్, జులై 1, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అనాధ పిల్లలకు అనేక హామీలు ఇచ్చిన 8 సంవత్సరాల 8నెలలు అవుతున్న ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదని తక్షణమే అనాధలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేస్తూ మహాజనత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కోదాడ పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పిఎస్ కోదాడ పట్టణ నాయకులు ఇటుకల రమేష్ ఏపూరి సత్యరాజు మాదిగల ఆధ్వర్యంలో జరిగిన అనాధల హరిగోశ నిరసన దీక్ష క్యాక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మహాజన సోషలిస్టు పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి ఏపూరి రాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ప్రభుత్వమే అమ్మనాన్న అవుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జూన్ 23,2015లో అనాధల కోసం ప్రత్యేకంగా జిల్లాకు ఒక గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామని వారికి ప్రభుత్వమే ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తుందని అందుకు మొట్టమొదటగా యాదగిరిగుట్టలో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ



ఆహ్వానించి ప్రారంభిస్తామని భరోసా ఇచ్చి నేటికి 8 సంవత్సరాలు 8నెలలు కావస్తుంది. కానీ నేటికి అమలుకు నోచుకోలేదు. అంతేకాకుండా జనవరి 8 2022 రాష్ట్ర ఐటి మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కెటిఆర్ నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘం జరిపి తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు స్మార్ట్ కార్డులు అందజేస్తామని తద్వారా వారికి కుల, ఆదాయ ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు అవసరం లేదని చెప్పివారికి కెజి టు పీజి ఉచిత విద్యను అందిస్తామని గురుకుల పాఠశాలలో ఇంటిగ్రేట్ క్యాంపస్‌లు ఏర్పాటుచేస్తామని మంత్రివర్గ ఉప సంఘం సిఫార్సును కెటిఆర్ ప్రకటించారు. ఇప్పటి వరకు 2 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఆనాటి ప్రతిపాదన ఏవి కూడా అమలు కాలేదు. ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. కావున ఇలాంటి పరిస్థితుల్లో అనాధ పిల్లలకై ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇక ఏమాత్రం ఆలస్యం చేసిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని తెలిపారు. ఈ యొక్క దీక్షలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య, మునగాల మండలం ఎంఎస్‌పిపార్టీ ఇంచార్జి శ్రీను, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు సోమపంగు అశోక్ ఎమ్మార్పిఎస్ పట్టణ నాయకులు ఇటుకల రమేషన, ఏపూరి సత్యరాజు, పంది లక్ష్మయ్య, కర్లరాజు, మరియు చిన్నారులు, ఏపూరి వినయ్, కుడుముల సాత్విక్, ఏపూరి విజయ్, కలకొండ బాల, తాళ్ళపాక చిన్ను,పిడమర్తి వరుణ్, ఏపూరి విహాస్,కృష్ణ, చెర్రీలు పాల్గొన్నారు.

# ఒకవైపు రోడ్డునైనా పూర్తి చేయాలని- నూనె

*నార్కట్‌పల్లి, జులై 1 ప్రభాతవార్త*

అనుభవజ్ఞులైన ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు రోడ్డు విస్తరణ లేక మరమ్మత్తుల సమయంలో తగు జాగ్రత్తలు పాటించి ప్రజలకు రవాణా కార్య కలాపాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటూ పనులను పూర్తి చేస్తారు కానీ దానికి భిన్నంగా 25 రోజుల క్రితం నార్కట్‌పల్లి పాత హైవే రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి పూర్తిగా రోడ్డును త్రవ్వి వదిలేశారని , దీని వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు.నార్కట్‌పల్లిలో జరుగు తున్న రోడ్డు మరమ్మత్తుల పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు.ప్రస్తుతం 65 జాతీయ రహదారిపై ఆంధోల్ మైసమ్మ వద్ద కానీ మరే ఇతర చోట కూడా ఒక వైపు రోడ్డును పూర్తి చేశాక మరోవైపు చేస్తున్నారు కానీ దానికి



భిన్నంగా 2.5 కిలోమీటర్ల నడివిలో రోడ్డును ఇరువైపులా త్రవ్వి వదలడంతో వర్షం వచ్చినప్పు నీరు నిలవడంతో పాటు, ద్విచక్రవాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని , సైకిల్ నుండి లారీ వరకు ముందుకు కలదలేకపోతున్నారని ఆయన అన్నారు.ఇవన్నీ చూసి కూడా అధికారులు కానీ నిత్యం తిరిగే ఎమ్మెల్యే కూడా స్పందిచకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.రోడ్డు త్రవ్వి ఎటువంటి పనులు చేపట్టకుండా వదిలేసిన కాంట్రాక్టర్ బాధ్యతా రాహిత్యంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా ఒక్కవైపు నైనా కొత్త రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ అక్కడే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో పిఆర్‌పిఎస్ నాయకులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఉయ్యాల లింగస్వామి, చిట్లిమళ్ళ శ్రవణ్ కుమార్, శిగ కరుణాకర్, బాజ రవి, బుర్రి లక్ష్మణ్, కడారి రవి, రుద్రాక్షి రాందాసు, ఉండ్రాతి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోరింటాకు పండుగ

**హుజూర్‌నగర్‌రూరల్ జూలై 1 ప్రభాతవార్త**

ఆషాఢమాసం వచ్చిందంటే ప్రతి మహిళ తన చేతుల నిండా ప్రకృతి వనమూలికలతో తయారు చేయబడిన గోరింటాకును అందంగా తన చేతులకు అలంక రిం చు కునే మాసం ఆషాఢవ ాసం. మండలంలోని గోపాలప ురంలో విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలంతా చేరి సాంప్రదా యబద్ధంగా గోరింటాకు కోసుకొని పొత్రంతో రుబ్బుకొని సాంప్రదాయం ప్రకారం చిన్న పెద్ద అందరు ఒకచోట కూర్చుని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని తర్వాత ఎర్రగా పండిన అందమైన తమ చేతులను చూసుకొని మురిసిపోయారు. ఈ సందర్భంగా విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు లీలావతి చీకూరి మాట్లాడుతూ గోరింటాకు పండుగను కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆషాఢమాసంలో ఒకరోజు మెహందీ డేగా మహిళలు సంతోషంగా నిర్వహించే ఈ పండుగను ప్రక టించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఔషధాలతో కూడిన ఆకు గోరింటాకు కాబట్టి స్త్రీ, పురుషులు ఎవరైనా పెట్టుకోవచ్చన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

**నడిగూడెం జూలై 1 ప్రభాతవార్త**

స్థానిక బిజెపి కార్యాలయంలో శనివారం శక్తికే ంద్ర ఇంఛార్జ్ బూత్ అధ ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్పకాలిక్ విస్తారక్ పవన్‌కుమార్ మాట్లాడుతూ కే ంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచా రం చేయాలన్నారు. బూత్ అధ్యక్షులకు పలు సూచనలిచా ్చరు. మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార ్యక్రమాలు, మ ండల, బూత్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకలనాగరాజు, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య,పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డయాగ్నస్టిక్ హబ్ ప్రారంభం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*



తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నల్లగొండలో 57 పరీక్షల నుండి 134 పరీక్షలకు అప్‌గ్రేడేషన్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హారీష్‌రావు కమీషనర్ మరియు కుటుంబ సంక్షేమశాఖ శ్వేత మహంతి కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి ప్రారంభించారు. వీరితో పాటు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజకుమారి, సూపరిం టెండెంట్ డా.లచ్చునాయక్, డిప్యూటి వైద్యాధికారి డా. ఎల్ వేణు గోపాల్‌రెడ్డి, టిహబ్ మేనేజర్, స్టాప్, ఎల్‌టిలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

*మఠంపల్లి జూలై 1 ప్రభాతవార్త*

వివిధ కారణాలతో అనారోగ ్యంపాలై వైద్య పరీక్షల నిమిత్తం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికిసిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం మఠంపల్లి గ్రామసర్పంచ్ మన్నెం శ్రీనివాస రెడ్డి బాధి తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేద ప్రజలకు వరంలాంటిదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజకవ ర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని అధికారం లోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర ్పంచ్ కొండేటి సుధాకర్‌రెడ్డి, చింతల సత్య ం, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన విసి

*నార్కట్‌పల్లి, జులై 1 ప్రభాతవార్త*



తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌ను మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవిలు మర్యాద పూర్వ కంగా కలిసి సన్మానించారు.

# సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ ప్రోగ్రాం



ములుగు టౌన్ ప్రభాతవార్త:
శనివారం ప్రధాన నరేంద్ర మోడీ దృశ్య మాధ్యమం ద్వారా మధ్యప్రదేశ్ నుంచి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. దాన్ని ములుగు జిల్లాలో 51 హెల్త్ వెల్నెస్ సెంటర్లలో ఆరోగ్య సిబ్బంది, ఇతర అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జాకారం హెల్త్ వెల్నెస్ సెంటర్ నుండి వైద్యాధికారులతో, ప్రజాప్రతినిధులుతో వీక్షించడం జరిగింది. ఇందులో ఎంఎల్‌హెచ్‌పీ పల్లె దావఖన వైద్యాధికారి డాక్టర్ అమూల్య, పిహెచ్సి వైద్యాధికారులు, జడ్పిటీసీ, ఎంపీపీ శ్రీదేవి, గ్రందాలయ చైర్మన్ గోవింద నాయక్, ఏఎన్ఎంలు, ఆశాలు వీక్షించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రక్తమీణతకు ముఖ్య కారణమైన సికిల్ సెల్ అను వ్యాధిని నిర్మూలించడం, ఈ వ్యాధి ఉన్నవాళ్లు కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులతో పాటు రక్తహీనత కలిగి ఉంటారని, ఈ సికిల్ సెల్ వ్యాధికి ప్రపంచంలో కేవలం మూడు రకాల చికిత్సలు ఉన్నాయని, అవి హైడ్రాక్సి యూరియా, రక్త మార్పిడి, ఎముకలోని మూలగ మార్పిడి ఈ మూడు పద్ధతులు చాలా ఖరీదైనవని. చికిత్స కంటే నివారణ ముఖ్యమనే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలలో ముఖ్యంగా ఆదివాసీలలో అవగాహన, వడపోత పరీపోత పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు. అందులో భాగంగా సోమవారం నుండి బుధ, శని వారలు తప్ప మిగతా నాలుగు రోజులు పని దినాలలో మొదటగా పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు 45 బృందాలతో పరీక్షలు చేయనున్నారు. ఈ యొక్క పరీక్షలు ఆధారంగా గిరిజన జనాభాలో ఎంత శాతం సికిల్ సెల్ ఎనీమియా ఉంది అని తెలుసుకునే అవకాశం ఉందని, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. కాబట్టి పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కోరారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




ములుగు టౌన్ ప్రభాతవార్త:
శనివారం డాక్టర్స్ డే వేడుకలు ములుగు జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో డాక్టర్ అప్పయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన జరిగినవి. ఈ వేడుకలలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, డాక్టర్ రఘు సివిల్ సర్జన్ స్పెషలిస్ట్, డాకట్ర్ ప్రవీణ్‌రెడ్డి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్టిఈపీ డాక్టర్ రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సిడి డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంసిహెచ్ డాక్టర్ పవన్‌కుమార్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన వైద్యాధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ.. వైద్యాధికారులకు సాధారణ ప్రసవాలు చేయాలని, సిజేరియన్ ప్రసవాలకై ఎవరైనా ఒత్తిడి తెచ్చిన కూడా వాటిని ప్రోత్సహించకూడదని తెలిపారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వైద్యాధికారులకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించడం, వారందరినీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన డాక్టర్ జగదీష్, డాక్టర్ రఘు, డాక్టర్ ప్రవీణ్‌రెడ్డిని డాక్టర్స్‌డే సందర్భంగా వారిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు దుర్గారావు, సంపత్‌రావు, హెచ్ఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 4 సర్వీసెస్ పరీక్ష




గోవిందరావుపేట ప్రభాతవార్త:
మండలంఓల గ్రూప్ ఫోర్ సర్వీసెస్ పరీఓ శనివారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 216 అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 188 అభ్యర్థులు హాజరైనట్లు పరీక్షల నిర్వాహకులు, కళాశాల ప్రిన్సిపాల్ జిలకర వెంకన్న తెలిపారు. అదేవిదంగా పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో 144 మంది హాజరు కావాల్సి ఉండగా 123 మంది పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోంది దివాకర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షా కేంద్రాల వదదన 144 సెక్షన్‌తో పాటు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ సిహెచ్.కరుణాకర్‌రావు తెలిపారు. మొత్తం మీద పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్ష రాసేవారికి అవసరమైన వైద్య, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు.

## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం



గోవిందరావుపేట ప్రభాతవార్త:
మండలంలోని పస్రా గ్రామంలో సుజాత రోగనిర్ధారణ పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా మండల వైద్య అధికారులైన డాక్టర్ సుకుమార్, డాక్టర్ చంద్రకాంత్‌లను సుజాత రోగ నిర్ధారణ పరీక్షా కేంద్రం యజమాని కొండి భార్గవ్ డాక్టర్స్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ.. దేవుడు మనిషికి జన్మనిస్తే డాక్టర్ రూపంలో ఉన్న దేవుడు పునర్జన్మని ఇస్తాడు అని వృత్తిలలో పవిత్రమైన వృత్తిగా భావిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న డాక్టర్ల రుణం ఎప్పటికి తీర్చుకోలేనిదని భార్గవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జంపయ్య, ఆర్ఎంపి వెంకన్న, మెడికల్ షాప్ యజమాని సునల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సేవలు భేష్: సిఐ మండల రాజు



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:
మండలంలోని శంకరాజుపల్లి గ్రామానికి చెందిన రమాదేవి అనే డెలివరీ మహిళకు అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం కావాలని తెలుసుకొని ఏటూరునాగారం సామాజిక హాస్పిటల్‌కు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మండల రాజు మాట్లాడుతూ.. ఎవరికీ రక్తం కావాలన్న క్షణాల్లో సమాకురుస్తున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులకు ప్రజలు రుణపడి ఉంటున్నారని, రక్తదానం మరొకరికి ప్రాణం పోస్తుంది అన్నారు. యువత సామాజిక సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. బ్లడ్ డోనర్స్ ఇలాంటి సేవలు మరిన్ని చెయ్యాలని కోరారు. కార్యక్రమం అనంతరం ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సిఐ మండల రాజుని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, పెండ్యాల ప్రభాకర్, దివ్య డిజిటల్స్ సర్వేష్, మెరుగు హరీష్, యర్రమనేని సతీష్, వద్ది నరేష్, తడక సుమన్, బండారు లక్కీ, గండపల్లి సుకేష్, నారా ప్రశాంత్, ఎండి గయస్, ఖయ్యుమ్ ఖాన్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## డాక్టర్‌ను సన్మానించిన ఆసుపత్రి సిబ్బంది



కన్నాయిగూడెం ప్రభాతవార్త:
డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ గిరి బాబును సన్మానించారు. అనంతరం డాక్టర్ గిరిబాబు డాక్టర్స్ డే సందర్భంగా మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కన్నాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ అందుబాటులో ఉంటారని అన్నారు. అలాగే జ్వరాలు బారిన పడితే మండల ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సంప్రదించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ల్యాబ్ అసిస్టెంట్ మల్లెల గంగాధర్, సమ్మక్క, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జరిగే కాంగ్రెస్ జన గర్జన సభను జయప్రదం చేయండి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**



గోవిందరావుపేట ప్రభాతవార్త:
ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా జూలై 2న ఆదివారం ఖమ్మంలో నిర్వహించనున్న కాంగ్రెస్ జనగర్జన సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి పొంగులేటి రాకను స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిధిగా ఖమ్మం సభకు హాజరుకానున్న నేపధ్యలో ఈ సభకు అంచనాకు మించి జనం వచ్చే అవకాశం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండలం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నేడు గురుపౌర్ణమి వేడుకలు

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఆలయ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు ప్రత్యేక హోమం, అభిషేకం, మద్యాహ్నం 12.30 గంటలకు మహా అన్నదానం, సాయంత్రం శ్రీసాయిబాబా వారికి విశేష పల్లకి సేవ నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## సిక్కా సెంట్రల్ వైస్ ప్రసిడెంట్‌గా సంజీవరావు

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రసిడెంట్‌గా భూపాలపల్లి ఏరియాకు చెందిన దాసారపు సంజీవరావును నియమించినట్లు అసోసియేషన్ కేంద్ర కమిటి అద్యక్షుడు బొల్లం మదు తెలిపారు. భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయంలో అసిస్టెంట్ సూపరెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సంజీవరావును కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్‌గా నియమించటం జరిగింది. భూపాలపల్లి బ్రాంచీ సిక్కా కార్యదర్శులుగా సొప్పరి రాంచందర్, గంగినేని సతీష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. వారి నియామకం పట్ల భూపాలపల్లి ఏరియాకు చెందిన సింగరేణి క్లరికల్ స్టాఫ్ ఉద్యోగులు అభినందించారు.

## ఘనంగా డాక్టర్స్ డే

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రెడ్ క్రాస్ సోసైటి ఆద్వర్యంలో సంయుక్తంగా డాక్టర్స్ డే కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్స్ పీతామహుడు డాక్టర్ బీకే రాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీకే రాయ్ వైద్య రంగంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాశెట్టి శ్రీనివాస్, డాక్టర్ కేఎస్ కిరణ్, డాక్టర్ తౌటం ప్రధాన్, డాక్టర్ నవీన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రవీన్, డాక్టర్ స్నిగ్ధ సంస్పృతి, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సింధూకుమారి, డాక్టర్ తనూజరాణి పాల్గోన్నారు.

## జిల్లాలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం

### కలెక్టర్ చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డిప్యూటి ఇన్స్‌పెక్టర్ సైదిరెడ్డి, జిల్లా రిజిస్టార్ హరికోట్ల రవి ఆద్వర్యంలో సబ్ రిజిస్టార్ తస్లీమా మహ్మద్‌తో రిజిస్ట్రేషన్ శనివారం ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ అనంతరం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా చేతుల మీదుగా మొదటి రిజిస్ట్రేషన్ భూ దస్తావేజులు, మ్యారేజ్ సర్టిఫికెట్‌లను రిజిస్ట్రేషన్ దారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వాసులకు రిజిస్ట్రేషన్ సేవలు అందనున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రశాంతంగా గ్రూప్ 4 పరీక్షలు

### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా శనివారం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కాలేజి, తేజస్విని జూనియర్ కాలేజి, జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల జంగేడులో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ భవేశ్‌మిశ్రా పరిశీలించారు. జిల్లాలో 29 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా మొత్తం అభ్యర్థులు 7482 మంది ధరఖాస్తు చేసుకోగా ఉదయం 6075 మంది హాజరు కాగా 1407 మంది గైర్హాజర్ అయ్యారు. మద్యాహ్నం 6020 మంది హాజరు కాగా 1462 మంది గైర్హాజర్ అయ్యారు.



పరీక్షా కేంద్రం తనిఖీకి వచ్చిన కలెక్టర్ భవేశ్‌మిశ్రాను విదుల్లో ఉన్న కానిస్టేబుల్ రాజారాం కలెక్టర్‌ను ఆపి తనిఖీ చేశారు. సెల్‌ఫోన్ ఉందా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సహకరించిన కలెక్టర్ విధుల పట్ల అంకిత భావంతో వ్యవహరించిన కానిస్టేబుల్‌ను అభినందించారు.

## ఆచార్య బి.సురేష్‌లాల్‌కు అరుదైన గౌరవం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 1 ప్రభాతవార్త :*



ప్రతిష్టాత్మకమైన డెవలప్‌మెంట్, సస్టేనబిలిటి సొసైటీ ఫెలోగా కాకతీయ విశ్వవిద్యాలయం అర్ధశాస్త్ర సీనియర్ అధ్యాపకులు ఆచార్య బి.సురేష్‌లాల్ ఎంపికయ్యారు. జపాన్‌కు చెందిన డెవలప్‌మెంట్, సస్టేనబిలిటి సొసైటీ నుంచి ఎంపిక లేఖను అందుకున్నట్లు ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు. వీరు 27సంవత్సరాల సుదీర్ఘ బోధనా అనుభవం కలిగి 22పుస్తకాలను, 130 అంతర్జాతీయ పరివోధన వ్యాసాలను ప్రచురించారు. ఆరుపరిశోధన ప్రాజెక్టులను పూర్తి చేయగా వీరి మార్గదర్శకత్వంలో 16మంది పరిశోధకులు పీహెచ్‌డీ పూర్తిచేశారు. గతంలో వీరు అమెరికాలోని అంతర్జాతీయ సామాజిక శాస్త్రాల అకాడమీ ఫెలోగా, బ్రిటన్ లోని రాయల్ ఏసియాటిక్ సొసైటీ ఫెలోగా ఎంపికయ్యారు. అదేవిధంగా ఐర్లాండ్‌లోని గ్లోబల్ అండర్ గ్రాడ్యుయేట్ అవార్డులకు న్యాయ నిర్ణేతగా, భారత ఆర్థికసంఘం కార్యనిర్వాహక సభ్యుడిగా పనిచేస్తున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఇందిరగాంధీ జాతీయ అవార్డును, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ అధ్యాపక అవార్డులను అందుకున్నారు. ఈసందర్భంగా అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు పరిశోధకులు ఆచార్య సురేష్‌లాల్‌ను అభినందించారు.

## మరిన్ని పరిశోధనలు ట్రైబ్స్‌పై జరగాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 1 ప్రభాతవార్త :*




మరిన్ని పరిశోధనలు ట్రైబ్స్‌పై జరగాలి అని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. కేయూ విశ్రాంత ఆచార్యులు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్యులు ఆచార్య కె.చొక్కయ్య చే రచన చేయబడిన పుస్తకం ఫారెస్ట్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ షెడ్యూల్డ్ ఏరియా -ఇంపాక్ట్ ఆన్ షెడ్యూల్డ్ ట్రైబన్స నుకమిటీ హాల్‌లో శనివారం ఆవిష్కరించారు. ట్రైబల్ జీవన విధానం, వారి వ్యవసాయ పద్ధతి, విద్య, ఆరోగ్యం, సంక్షేమం, ఆహార అలవాట్లపై మరిన్ని పరిశోధనలు పుస్తకం రూపంలో తేవాలన్నారు. కార్యక్రమంలో విభాగ అధిపతి ఆచార్య టి.యాదగిరిరావు, బుగ్గాబాబు, ఆర్కిటెక్ట్ కోటిరాంబాబు, డాక్టర్ పి.వేణుమాధవ్, డాక్టర్ మందా వీరస్వామి పాల్గొన్నారు.

## షిర్డిసాయిబాబా మందరింలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ శ్రీవరప్రదాత షిర్డిసాయి బాబా మందరిం 13వ వార్షికోత్సవ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా శని త్రయోదశిని పురస్కరించుకొని శనివారం సాయినాధునికి తేనె, నెయ్యితో అభిషేకం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటశ్వర స్వామి కళ్యాణాన్ని జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు.

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 1 ప్రభాతవార్త :*



ఫార్మసీ కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల కాలిఫోర్నియో మెడికల్ సైన్స్ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య కె.చంద్రశేఖరన(47) అనారోగ్యంతో జూన్ 4వ తేదీన మృతిచెందగా ఆయన తండ్రి హదరాబాద్ వాస్తవ్యులు సుందర్‌రావు ఆచార్య చంద్రశేఖర్ వ్యక్తిగత పుసనతకాలను కేయూ ఫార్మసీ కళాశాలకు 116ఫార్మసీ సబ్జెక్టు సంబంధిత పుస్తకాలు, 80విలువైన అంతర్జాతీయ ఫార్మసీ జర్నల్స్ వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌కు అందచేశారు. ఈ పుస్తకాలను ఫార్మసీ కళాశాల గ్రంథాలయంలో రెఫరెన్స్‌కోసం ఉంచాలని వీసీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్‌కు సూచించారు. బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య చంద్రశేఖర్ మరణానికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పుష్పమాలలు, పుష్పాలతో నివాళులర్పించారు. విశ్రాంత ఆచార్యులు అడ్జెంక్ట్ ఆచార్యులు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్థిరమైన అభివృద్ధి కోసమే సహకార వ్యవస్థ: కొత్వాల

*పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:*

స్థిరమైన అభివృదినద కోసం సహకార వ్యవస్థ దోహదపడుతుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పాల్వంచ సహకార సంఘం ఎదుట కొత్వాల సహకార పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రజల మధ్య సంబంధాలు, స్థానిక వనరులు పెంపొందించడం, స్థానిక సమానత, సామాజిక భాగస్వామ్యం పరిరక్షణ లాంటి కీలక అంశాలు సహకార వ్యవస్థలో అంతర్లీనంగా ఉన్నాయన్నారు. ఉత్పత్తులు, సేవారంగం, పంపిణీ రంగాల్లో సహకార వ్యవస్థ అత్యంత విలీనమైన శక్తిగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంపెల్లి కనకేష్, కనగాల నారాయణరావు, సామా జనార్థన్‌రెడినడ, చౌగాని పాపారావు, ఎర్రంశెట్టి మధుసూధన్‌రావు, జరబన సీతారాంబాబు, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడ్డి, లక్ష్మీ, శోభారాణి పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌లో సీట్ల భర్తీ కోసం ఎంపికలు

*పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:*

ఐటీడీఏ భద్రాచలం పరిధిలో నిర్వహించబడుతున్న టీడబ్ల్యూ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని బాలురకు ఇంగ్లీష్ మీడియంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను టీడబ్ల్యూ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల కోసం 6,7,8,9 తరగతులకు బ్యాటరీ టెస్టులు, ఎంపికలు నిర్వహించారు. ఎంపికల ఆధారంగా 6వ తరగతిలో 1 సీటుకు గాను 30 మంది, 7వ తరగతిలో 1 సీటుకు గాను 20 మంది, 8వ తరగతిలో 4 సీట్లకు గాను 30 మంది, 9వ తరగతిలో 9 సీట్ల కోసం 25 మంది మొత్తం 85 మంది ఈ బ్యాటరీ టెస్టులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. వీరానాయక్, బుగ్గ వెంకటేశ్వర్లు, శ్రీనగేష్, మోతిలాల్, వెంకన్న, రాంబాబు పాల్గొన్నారు.

# ఖమ్మం జనగర్జన సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్, జూలై1, ప్రభాతవార్త

నేడు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చెరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన జనగర్జన సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై విజయవంతం చేయాలని మహబూబాబాద్ నియోజకవర్గనాయకులు భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో పొంగులేటి తిరిగి వస్తున్న క్రమంలో ఏర్పాటు చేసిన సభకు కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ ముఖ్య అతిధులుగా వస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. నిన్న మానుకోటకు వచ్చిన కేటిఆర్ వచ్చిన సందర్భంలో కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం హస్యాస్పదంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసే పార్టీ అయితే కాంగ్రెస్ నాయకులను ఎందుకు అరెస్ట్ చేయాల్సి వచ్చిందో సమాదానం చెప్పాలన్నారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తారనే భయంతో అరెస్ట్ చేశారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని అందులో భాగంగా మహబూబాబాద్‌లో అభివృద్ధి రోడ్లు, సైడ్‌డ్రైనేజీలు, త్రాగునీటి సౌకర్యం ఆనాడే ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 8మంది వైద్యులు మాత్రమే ఉన్నారని ఎంపి కవిత అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడే 40మంది వైద్యులు ఉన్నారని తెలిపారు. కేటిఆర్ మహబూబాబాద్‌కు వస్తున్నందుకు సంతోషించాం కాని వరాలు కురిపిస్తారని అనుకుంటే



అదేంకాకుండా కాంగ్రెస్ హయాంలో చేసినవే చెపుతూ పిట్టల దొరలాగా వచ్చి పిట్టకథలు చెప్పి వెళ్లాడని ఎద్దేవా చేశారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే గిరిజనులకు పట్టాల పంపిణీ హామి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అట్టి పట్టాలను లొక్కొని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తిరిగి అవే పట్టాలను ధరణిగా పెరుమార్చి ఇస్తున్నారని కొత్తగా ఇచ్చేది ఏమి లేదన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసుల అండతో గిరిజనులు తమ భూములు సేద్యం చేసుకుంటున్న సమయంలో వారిపై విచక్షణ రహితంగా హింసించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వంటగ్యాస్‌కు రూ.500, ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫితోపాటు వరంగల్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామిలన్ని నెరవేరుస్తామన్నారు. ఇటీవల సభలో సిఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల అగ్గిపెట్టల్లాగా ఉన్నాయని అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడని డబుల్‌బెడ్‌రూం ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. పికె సర్వేలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో గెలువడం కష్టమే అని తెలడంతో నియోజకవర్గంలో నామమాత్రంగా ఇచ్చి చెతులు దులుపుకున్నాడని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో సిఎం కేసీఆర్ ఎన్ని నక్కజిత్తులు వేసినా ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపె ఉన్నారన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటిఆర్‌తో చెప్పి ఇప్పిస్తామని మంత్రి సత్యవతిరాథోడ్ హామి ఇచ్చి సభలో కనీసం ఆ ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి జర్నలిస్టుకు 200గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలను కేటాయిస్తామని హామి ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ రేపు జరిగే జనగర్జన సభను అడ్డుకునేందుకు పెట్రోల్, డిజిల్ బంకులను ఖాళీ చేపిస్తున్నట్లుగా సమాచారం అందిందని ఏది ఏమైనా కాలినడకతో కూడా వెళ్లడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో చుక్కల ఉదయ్‌చందర్, వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి జగన్, పోతురాజు నాయకులు దస్రునాయక్, చెలమల్ల నారాయణ, రామ్మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, ఖలీల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మహబూబాబాద్, జూలై1, ప్రభాతవార్త

రైతులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ముఖ్య ఉద్దేశ్యం అని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పాథాలజి పరీక్షలకు సంబందించిన మిషన్‌ను జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందులతో కలసి ప్రారంభించారు. అనంతరం వీడియోకాన్ఫరెన్స్‌లో వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. డాక్టర్స్ డే



సందర్భంగా రాష్ట్రంలోని వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డయగ్నస్టిక్స్ సెంటర్‌లలో పాథాలజి, రేడియాలజి ల్యాబ్‌లలో గతంలో ఉన్న 59పరీక్షలకు అదనంగా 75రకాల పరీక్షలను అందుబాటులోకి తీసుకొచ్చి మొత్తంగా 134రకాల పరీక్షలను నేడు ప్రారంభించుకున్నామన్నారు. ప్రతి ఒక్కరు పరీక్షల కొరకు జిల్లాకేంద్రానికి రావాల్సిన అవసరం లేదని ప్రతి పిహెచ్‌సి, బస్తిదవాఖాన నుండే శాంపిల్స్ సేకరించి మొబిలైజెషన్ ద్వారా జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి పంపిస్తే గంటల వ్యవధిలోనే పెషంట్‌కు సమాచారం చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌వో హరీష్‌రాజ్, సూపరింటెండెంట్ వెంకట్రాములు, వైద్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్, జూలై1, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న హజ్రత్ సయ్యద్ ఇమాంశావలి ఉత్సవాల్లో డిసిసి అద్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మురళీనాయక్‌లు పాల్గొని ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ఫాతియా చేయించారు. రాబోయే రోజుల్లో పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని తద్వారా ముస్లిం సొదరులను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతురాజు రాజు, కౌన్సిలర్ కోడి శ్రీను, తాళ్లపల్లి జగన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎస్టిసెల్‌జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌నాయక్, యూత్ పట్టణ అధ్యక్షుడు కమలెందర్, ఎస్టిసెల్



పట్టణ అధ్యక్షుడు నరేష్‌నాయక్, నాయకులు లింగుస్వామి, సుదర్శన్, పాపయ్య, రవీందర్, జమిల్, రాము, భాస్కర్, సాయితేజ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, జూలై1, ప్రభాతవార్త

జిల్లా యందు ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాద్యాయులు, ప్రధానోపాద్యాయుల నుండి 2022విద్యా సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాద్యాయ అవార్డు కొరకు ఆన్‌లైన్ ద్వారా ధరకాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 15లోగా నెషనల్‌అవార్డ్‌టు టీచర్స్.ఎడుకెషన్.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బాధ్యతలు స్వీకరించిన మరిపెడ సిఐ రాజు

మరిపెడ, జూలై01, ప్రభాతవార్త



మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విదులు నిర్వహించిన నూనావత్ సాగర్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా కొత్తగూడెంలో సిఐగా పనిచేసిన లావుడ్య రాజు శనివారం మరిపెడ సిఐగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. చట్టాన్ని, ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

## వామ్మో విత్తనాల..?

-విత్తనాలు కొనుగోలు చేయడానికి జంకుతున్న రైతులు



మరిపెడ, జూలై1, ప్రభాతవార్త

జూన్ నెలలో తొలకరి వానజల్లులు కురవడంతో రైతన్నల్లో ఉత్సాహం, ఉల్లాసం మొదలైంది. ఏ విత్తనాలు కొనాలో.. ఏ విత్తనాలు కొనోద్దో అంతుపట్టని అయోమయంలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసినా నకిలీ విత్తనాల బెడద రోజురోజుకి పెరుగుతూనె ఉంది. ఎటు చూసినా నకిలీ విత్తనాలు దర్శనమిస్తున్నాయి. ఏ కంపెని విత్తనాలు మంచివి, ఏ కంపెనీ విత్తనాలు నకిలీవో తెలుసుకొలేని పరిస్థితి నెలకొంది. ఐదురోజుల క్రితం మండలంలోని గుండెపుడి గ్రామంలో సుమారు 45కేజిల బిటి త్రి నకిలీ విత్తనాలు పోలీసులకు పట్టుబడడంతో అన్నదాతల్లో భయం మొదలైంది. నెంబర్ వన్, నకిలీ విత్తనాలు ఒకే పోలికతో ఉండడంతో రైతులు అయోమయంలో పడుతున్నారు. నకిలీ విత్తనాల సరఫరాను, నాసిరకం ఎరువులను అరికట్టేందుకు పోలీసులు ఒక పక్క పటిష్టమైన చర్యలు తీసుకుంటుంటే మరోపక్క నకిలి విత్తనాలు రాత్రి,పగలు తేడా లేకుండా తెల్లవారుజమున దొంగచాటుగా రైతులకు మాయమాటలు చెప్పి వారి అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని వ్యాపారులు లక్షలు గడిస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేసి అమాయక రైతులను నకిలీ విత్తనాల బారి నుండి కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

మహబూబాబాద్, జూలై1, ప్రభాతవార్త



జిల్లాలో 46సెంటర్‌లలో జరిగిన గ్రూప్-4 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శనివారం ఉదయం ప్రారంభమైన గ్రూప్-4 పరీక్షల్లో భాగంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మధ్యాహ్నం టిఎంఆర్ఎస్ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష సెంటర్‌లను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. పెపర్-1 పరీక్షకు 14205 మందికి గాను 11,864మంది హాజరయ్యారని, మధ్యాహ్నం పేపర్-2 పరీక్షకు 2387మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా మొత్తంగా 83.19 హాజరు శాతం నమోదైంది. పరీక్ష జరిగే ప్రాంతాల్లో 144సెక్షన్ అమలు తీరును, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు త్రాగునీరు తదితర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దారు ఇమ్మానుయెల్, సెంటర్ల లైజన్ అధికారులు వాసుదేవ్, శోభన్‌బాబు, రాజు, నరేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గోరింటాకు పండుగ

**హుజూర్‌నగర్‌రూరల్ జూలై 1 ప్రభాతవార్త**



ఆషాఢమాసం వచ్చిందంటే ప్రతి మహిళ తన చేతుల నిండా ప్రకృతి వనమూలికలతో తయారు చేయబడిన గోరింటాకును అందంగా తన చేతులకు అలంక రిం చు కునే మాసం ఆషాఢవ ాసం. మండలంలోని గోపాలప ురంలో విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలంతా చేరి సాంప్రదా యబద్ధంగా గోరింటాకు కోసుకొని పొత్రంతో రుబ్బుకొని సాంప్రదాయం ప్రకారం చిన్న పెద్ద అందరు ఒకచోట కూర్చుని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని తర్వాత ఎర్రగా పండిన అందమైన తమ చేతులను చూసుకొని మురిసిపోయారు. ఈ సందర్భంగా విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు లీలావతి చీకూరి మాట్లాడుతూ గోరింటాకు పండుగను కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆషాఢమాసంలో ఒకరోజు మెహందీ డేగా మహిళలు సంతోషంగా నిర్వహించే ఈ పండుగను ప్రక టించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఔషధాలతో కూడిన ఆకు గోరింటాకు కాబట్టి స్త్రీ, పురుషులు ఎవరైనా పెట్టుకోవచ్చన్నారు. ఊరు, వాడ అందరు కలిసి పండగను జరుపుకోవాలని మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందన్నారు. ఈ కార్య క్రమంలో దొంతగాని విజయ, శిరీష, రమాదేవి, గిరిజ, సంధ్య, శ్రీలక్ష్మి, అంజమ్మ, నాగమణి, కరుణ, రామాంజమ్మ, విమల, నవ్య తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

**నడిగూడెం జూలై 1 ప్రభాతవార్త**

స్థానిక బిజెపి కార్యాలయంలో శనివారం శక్తికే ంద్ర ఇంఛార్జ్ బూత్ అధ ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్పకాలిక్ విస్తారక్ పవన్‌కుమార్ మాట్లాడుతూ కే ంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచా రం చేయాలన్నారు. బూత్ అధ్యక్షులకు పలు సూచనలిచా ్చరు. మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార ్యక్రమాలు, మ ండల, బూత్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకలనాగరాజు, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు పరబ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్, మహిళ మోర్చ అధ్యక్షురాలు బండారు శోభారాణి, నాయకులు గోపి, కొండయ్య, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో ఇంటింటి ప్రచారం

**నడిగూడెం జూలై 1 ప్రభాతవార్త**

డబల్ బెడ్‌రూం, ఇండ్ల స్థలాలు ఇవా ్వలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వేణుగోపాలపురం, కర్విరాల, కేశవాపురం గ్రామాలలో ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల ్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని, డబల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ఈనెల 3న ప్రజా సంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యం ఉండరాదన్నారు. రాష్ట్ర ప్రభుత ్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, తిరపయ్య, మస్తాన్,

## కొల్లు శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం

**నడిగూడెం జూలై 1 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న కొల్లు శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మకంగా ఉసా ్మనియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. యూనివర్సిటిలోని ప్రభుత ్వ పాలన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ బి.అమరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో సూర్యపేట, భువనగిరి మున్సిపాల్టీలలో ఘన వ్యర్థాల నిర్వహణ తీరుపై పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథాన్ని యూనివర్సిటి అధికారులు ఆమోదించారు. 2009లో ఉస్మానియా యూనివర్సిటి నుండి ప్రభుత్వ పాలనశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్రీనివాస్ 2010లో అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. సరైన వ్యర్థాల నిర్వహణతో పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని శ్రీనివాస్ కోరారు. డాక్టరేట్ స్వీకరించడం పట్ల డిఐఈవో జానపాటి కృష్ణయ ్య, కళాశాల ప్రిన్సిపాల్ మన్నెం సోమయ ్య, లెక్చరర్లు, కార్యాలయ సిబ్బంది శనివారం ఆయనను అభినందించారు. మరిన్ని అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. తనకు డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీ అధ్యాపకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్యుల సేవలు మరువలేనివి



**కొండమల్లేపల్లి, జూలై 1 ప్రభాతవార్త**

వైద్యుల సేవలు మరువలేనివని రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ మారం ఆనంద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులోగల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు డాక్టర్ల వేషదారణ, సాంస్కృతిక కార్యక్రమాలతో వైద్యుల ప్రాముఖ్యత గురించి నాటకం నిర్వహించి డాక్టర్లకు ఉన్న ప్రాధాన్యత వివరించారు. వైద్యులు సమాజంలో వారి పాత్ర చిన్నారుల ఉపన్యాసంతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, ప్రత్యూష, శైలజ, సుష్మ, నాగమణి, నిఖిత, సువర్ణ, రాధిక, విజయలక్ష్మి, నిరీక్షణ, అశ్విత, శోభారాణి, మాధవి, సరస్వతి, వర్షం తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక జ్ఞానం ప్రతీ ఒక్కరికి ఎంతో ముఖ్యం - ఎమ్మెల్యే



**నార్కట్‌పల్లి, జులై 1 ప్రభాతవార్త**

పుస్తకపఠనం, జ్ఞానం ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి , మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ మల్గ బాలకృష్ణలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని మంచి జ్ఞానాన్ని పొందాలని, పుస్తకపఠన అలవాటును విధిగా చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రటరి ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, ఉప సర్పంచ్ దోనాల శంకర్ రెడ్డి, నార్కట్‌పల్లి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మండల

# తొర్రూరు వార్త

## ఎల్ఎచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



**నెల్లికుదురు, జూలై 1, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని భస్టాండ్ చౌరస్తాలో ఎల్ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు జాటోతు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఎల్ఎచ్‌పిఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఎల్ఎచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్యనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎచ్‌పిఎస్ నాయకులు నారాయణ నాయక్, కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎదెల్ల యాదవరెడ్డి, నెల్లికుదురు మాజీ జడ్పిటిసి ఎచ్ వెంకటేశ్వర్లు, మానుకోట మాజీ జడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కుమ్మరికుంట్ల మౌనేందర్, పార్టీ నాయకులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపిటీసి నరేష్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఉపాధ్యక్షులు కిషన్‌నాయక్, ఆకుల కోంరెల్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సభను విజయవంతం చేయండి

**ఇనుగుర్తి, జూలై 1, ప్రభాతవార్త**



నేడు ఖమ్మంలో నిర్వహించే కాంగ్రేస్ పార్టీలో చేరికలు బారీ బహిరంగ సభకు మండలంలోని వివిద గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివెళ్ళి విజయవంతం చేయాలని ఇనుగుర్తి గ్రామశాఖ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, కొట్టం మహేందర్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు. ఖమ్మం సభలో కాంగ్రేస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేతుల మీదుగా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతోపాటు అనేక మంది మహామహులను కండువాలు కప్పి ఆహ్వానించనున్నారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పతనం ఖమ్మం నుండే ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం సభను జయప్రదం చేయండి



**తొర్రూరు రూరల్, జూలై 1, ప్రభాతవార్త**

నేడు ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని మండలపార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలతో మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ సమక్షంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ పాలనను అంతమొందించడానికి కాంగ్రెస్ బలోపేతానికై వివిధ జిల్లాల నుండి అగ్రనాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన జరుగాలంటే అది ఒక్క కాంగ్రెస్‌తోనే సాద్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల కుమార్, ఆయా గ్రామాల అధ్యక్షులు, యూత్ నాయకులు కాసర్ల రంగయ్య, వడ్లకొండ కుమారస్వామి, ఏర్పుల బిక్షపతి, అన్వేష్‌గౌడ్, సాగర్, ఉపేందర్, మాదాపూర్ శ్రీధర్, మధుకర్, ఐలయ్య, ప్రశాంత్‌గౌడ్, వేల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్ ప్రేమ

# పాలు పట్టి.. బుజ్జగించి

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త



ఉద్యోగ భాధ్యతగా తన పసిబిడ్డను ఇంట్లోనే ఉంచి విధి నిర్వహణకొచ్చిన మహిళా కానిస్టేబుల్ ఉదో ్యగం కోసం పోటీ పరీక్షలకు హాజరైన మరో తల్లి కన్న కూతురిని బుజ ్జగించి పాలు పట్టిన మానవీయ దృశ్యం ఇది. రాష్ట్ర వా ్యప్తంగా శనివారం జరిగిన టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-4 పరీక్షల్లో భాగంగా గూడూరులో కూడా మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఈ పరీక్షలకు కొందరు పసి పిల్లలతో సహా హాజర య్యారు. స్థానిక గూడూరు బాలుర హైస్కూల్‌లో ఏర్పా టు చేసిన పరీక్షా కేంద్రలో పరీక్ష రాసేందుకు చిన్న గూడూరు నుండి తన నెలల వయసున్న పసిపాపతో ఓ అభ్యర్థి హాజరైంది. పరీక్షా కేంద్రలోకి వెళ్లేసమయంలో పాపను తన అక్క దగ్గర ఉంచి వెళ్లగా తల్లి దగ్గర లేకపోవడంతో పాప గుక్క పెట్టి ఏడవడం మొదలు పెట్టింది. దీంతో అక్కడే విధుల్లో ఉన్న కొత్తగూడ పోలీస్‌స్టేషన్‌కు చెందిన మహిళా కానిసే ్టబుల్ వెంటనే ఆ పాపను తీసుకొని బుజ్జగించి, సీసా పాలు పట్టి తన తల్లి ప్రేమను ప్రదర్శించింది. దీంతో ఆ పాప ఏడుపు ఆపేసింది. తాను కూడా తన చిన్నబాబును ఇంటి వద్ద వదిలి విధులకు హాజరయ్యానని, పాప గుక్కపెట్టి ఏడుస్తుంటే భాధ అనిపించి ఎత్తుకొని పాలు పట్టానని తన కళ్లల్లో సుడులు తిరుగుతున్న కన్నీటిని బయటకు కనపడనీయకుండా చెప్పింది.

# ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-4 పరీక్షలు గూడూరు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షల నిర్వహణకు గూడూరులో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 715 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఒక్కరు మాత్రం పది నిమిషాలు ఆలస్యంగా రావడంతో పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి 240 మంది అభ్యర్థులను కేటాయించగా 195 మంది హాజరయ్యారు. బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 360 మందికి 294 మంది, చంద్రుగూడెంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 288 మందికి 226 మంది హాజరైనట్లు సెంటర్ల భాధ్యులు సుమన్, కాంతారావు, సాయిబాబాలు తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల కేంద్రం వద్ద



పరీక్షా రాసేందుకు తొర్రూరు నుండి వచ్చిన ఓ యువతి పది నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు.

# మా వ్యవసాయ కాస్తు భూమిని దౌర్జన్యంగా లాక్కున్నారు

## స్వంత వ్యవసాయ భూమిలో అక్రమ కనీలు నాటడంపై ఆవేదన

## చిన్న ముల్కనూర్‌లోని ఈ ఘటనపై పలువురి గ్రామస్థుల మద్దతు



చిగురుమామిడి, ప్రభాతవార్త

మా వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా లాక్కొని, అదే మా స్వంత భూమిలో హద్దులు చెరిపేసి తన వ్యవసాయ భూమిలో కలుపుకున్న వ్యక్తిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన కయ్యం లక్ష్మి, కయ్యం స్వరూప, కుటుంబ సభ్యులతో సహ ఆవేదన చెందుతున్నారు. వీరు మాట్లాడుతూ మా తాతల వంశపారంపర్యంగా (దాదాపు 50 సంవత్సరాలు) వచ్చిన రెండెకరాల వ్యవసాయ భూమిని సేద్యం చేసుకుంటున్నామని, ఈ లోగా మా వ్యవసాయ పొలం పక్కనే ఉన్న వ్యక్తి మాకు తెలపకుండా, మా అనుమతి తీసుకోకుండా దౌర్జన్యంగా మా భూమిని కొంత మేరకు లాక్కొని అతని వ్యవసాయ భూమిలో కలుపుకొని హద్దులు సైతం చెరిపివేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అతని తీరుపై శనివారం రోజున రోదిస్తూ విలేకరులతో, గ్రామస్థులతో, గ్రామ ప్రజాప్రతినిధులతో బాధిత మహిళా రైతులు మొర పెట్టుకున్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ చేసి తమ భూమిని తమకు ఇప్పించవల్సిందిగా కలెక్టర్ గారిని, మండల రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. ఈ భూమికి చెందిన సర్వహక్కులు తమకే ఉన్నాయని, ధరణి పాస్‌బుక్‌తో సహా కాస్తు, కబ్జాలో కూడా ఉన్నామని, ఈ విషయంలో దేనికైనా సిద్ధమేనని, మాకు న్యాయం జరగని యెడల ఇదే మా వ్యవసాయ భూమిలో ఆత్మహత్య చేసుకొని చనిపోతామని పురుగుల మందు డబ్బాలను చూపిస్తూ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇందులో సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ పైడిపెల్లి నరేష్, నాయకులు పెసరి రాజేశం, బరిగెల సదానందం, ముప్పిడి రాజిరెడ్డి, చిరంజీవి వెంకన్న, పూదరి వేణు, కయ్యం రాజు, కయ్యం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్యశాలలో డాక్టర్స్ డే




కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

శనివారం డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ నేత్ర వైద్యశాలలో ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్స్ డాక్టర్ విజయదేశముక్, డాక్టర్ పీ.శ్వేత, డాక్టర్ మెతుకు స్వాతి, డాక్టర్ హారిక, డాక్టర్ మైమునా మహావీష్, డాక్టర్ స్వాతిశ్రీలను కంటి దవఖానా హాస్పిటల్ మేనేజ్మెంట్ ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి సిబ్బంది కూడా డాక్టర్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డాక్టర్ అపర్ణ రెడ్డి, రీజినల్ హెడ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆసుపత్రిలోని పలు విభాగాలను విక్షించి అభినందించారు. చైర్మన్ కొండ వేణు మూర్తి అభ్యర్తన మేరకు వెంటనే క్యాష్ డిపాజిట్ ఏటిఎంను మంజూరు చేశారు. ఇక ముందు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆసుపత్రికి సహకారం అందచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ప్రకాష్ హోల్లా, డాక్టర్ మురళీధర్ రావు, కొల అన్నారెడ్డి, క్లబ్ అధ్యక్షులు లంబు సుధాకర్‌రెడ్డి, రాగి శ్రీనివాస్, కార్యదర్శులు, క్లబ్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం




గూడూరు, జూలై 1, ప్రభాతవార్త

మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో మహబూబాబాద్ లయన్ స్క్లబ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పలు కార్యక్రమాలు నిర్వహి ంచినట్లు సర్పంచ్ విజయశ్రీరెడ్డి తెలిపారు. డాక్టర్స్‌డే సందర్భంగా గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పలకలు పంపిణి చేసి ప్రాంగణంలో మొక్కలు నాటినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులతో పాటు స్థానికులు పలువురు పాల్గొన్నట్లు తెలిపారు.

# సికిల్‌సెల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎంహెచ్ఓ



గూడూరు, జూలై 1, ప్రభాతవార్త

జాతీయ సికిల్‌సెల్ ఎనీమియా నిర్మూలన కార్యక్రమాన్ని గూడూరులోని వెల్‌నెస్ సెంటర్‌లో జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. నెల రోజుల పాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ రక్తహీనతపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేపడతారు. స్థానిక పాఠశాలలకు చెందిన కొంత మంది విద్యార్థులకు వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష, సికిల్‌సెల్ పిఓ శ్రవణ్‌కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రాజ్‌కుమార్, అయోధ్యాపురం వైద్యాధికారిణి యమున, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు బీజేపీ ఇంటీంటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీ నాయకులు ఇంటీంటా ప్రచారం చేస్తున్నారు. మేరా బూత్ సబ్సే మజ్బూత్ మరియు మహా సంపర్క్‌లో భాగంగా శనివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటీంటా తిరిగి ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామంలోని మూడు బూత్‌లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ శేఖర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా నాయకులు దేవసానికృష్ణ, పత్తి స్వామిరాజు, గాండ్ల రాజం, పత్యం అంజనేయులు, బూత్ అధ్యక్షుడు అంజన్న, రాంరెడ్డి, సందీప్‌రెడ్డి, దేవరాజు, శంకర్, రవి, నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబడిన గ్రూప్-4 పరీక్షలు జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. జనగామ పట్టణంలోని ఎస్పీఆర్‌స్కూల్, ఆర్ఆర్ఎం కాలేజీలో జిల్లా కలెక్టరన సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరీక్షలు జరుగుతున్న తీరును సందర్శించి పరిశీలించారు. జిల్లాలో 29సెంటర్లకు 29మంది ప్రత్యేక అధికారులు, ఎనిమిది మంది రూట్ అధికారులను నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించామన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ మొత్తం 10654మంది విద్యార్థులకు గాను 8957మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 1697మంది గర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 84.07శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

**- రఘునాథపల్లిలో..**

మండలకేంద్రంలో గ్రూప్ -4 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండలకేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలలో ఆరువందల మంది అభ్యర్థులు పరీక్షకు



హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఎస్ఐ రఘుపతి పర్యవేక్షణలో రెండుసెంటర్ల వద్ద 144సెక్షన్‌ను అమలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి.అన్వర్, ఆర్ఐలు బలరాం, అన్వేష్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నదీ జలాలలో నీటి సమస్య పరిష్కారానికి కృషి

**కొత్తగూడ, జూలై 1, ప్రభాతవార్త**

నదీ జలాలలో ఏజెన్సీ మండలాల్లో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. కొత్తగూడ మండల కేం ద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న అటవీశాఖ సమస్యలను కూడా పరిష్కరిస్తామని, ఏజెన్సీ వాసులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని, సిఎం కెసిఆర్‌తో పాటు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఏజెన్సీ వాసుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలైన దళితబంధు, గృహలక్ష్మి తో పాటు అన్ని పథకాలు ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో



నడుస్తుంటే ప్రతి పక్షాలు మాత్రం పని కట్టుకొని విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. కాం గ్రెస్‌పార్టీ ప్రజల కోసం ఏ పోరాటాలు చేసిందో చెప్పాలన్నారు. వారి పాలనలో ప్రజా, రైతు వ్యతిరేకత కార్యకలాపాలు కొనసాగించారన్నారు. ఈ ప్రాంత వాసుల్లో ఎంతో చైతన్యం ఉందని కాంగ్రెస్‌పార్టీ మాయ మాటలు ఎవరూ నమ్మబోరన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీ తన అబద్ధపు ప్రచారాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వనం శ్రీనివాస్‌కు ఘన సన్మానం..



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

డాక్టర్స్ డే సందర్భంగా జనగామ పట్టణంలోని ఎండి జనరల్ మెడిసిన్ సివిల్‌సర్జన్ స్పెషలిస్ట్ ప్రముఖ వైద్యనిపుణులు వనం శ్రీనివాస్‌ను లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జనగామ డైమండ్స్ అధ్యక్షుడు లయన్ బిజ్జాల నవీన్‌కుమార్‌గుప్తా, ప్రధాన కార్యదరన్శి జెండా సాంబశివరావు, గుడిశాల శివరామకృష్ణ, గట్టు వెంకటేశ్వర్లు, గందే వేణు, గట్టు శ్రీనివాస్, కందుకూరి కుమార్, తొడుపునూరి ప్రసాద్, పులిగిల్ల సంజయ్, మారుతి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్షలు



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 1 ప్రభాతవార్త :**

డివిజన్‌కేంద్రంలోని ఏడు కేంద్రాలలో శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. సెయింట్ మెరీ హైస్కూల్‌లో మొత్తం 264మంది అభ్యర్థులకు 227మంది హాజరుకాగా, 37మంది గైర్హాజరయ్యారు. విద్యాజ్యోతి డిగ్రీ , పీజీ కాలేజీలో 384మందికి 306మంది హాజరు కాగా 78మంది గైర్హాజరయ్యారు. సోషల్‌వెల్ఫేర్ జూనియర్ కళాశాల 336కు 278మంది హాజరు కాగా, 58మంది గైర్హాజరయ్యారు. లయోల హైస్కూల్‌లో 336మందికి 285మంది హాజరు కాగా, 51మంది గైర్హాజరయ్యారు. మోడల్‌స్కూల్‌లో 288మందికి గాను 235మంది హాజరు కాగా, 53మంది గైర్హాజరయ్యారు. పాల్‌టెక్నిక్ కళాశాలలో 288కి గాను 246మంది హాజరు కాగా, 42మంది గైర్హాజరయ్యారు. సెయింట్ థామస్ స్కూల్ 648కి గాను 537మంది హాజరు కాగా 111మంది గైర్హాజరయ్యారు. మొత్తం ఏడు కేంద్రాలలో 2544మందికి గాను 2114మంది హాజరు కాగా, 430మంది గైర్హాజరయ్యారని తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, దేవాసింగ్ తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో ఏసీపీ రఘుచందర్, సీఐ రాఘవేందర్, ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, వినయ్‌కుమార్, ఎంపీవో సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# చిట్‌ఫండ్... హాంఫట్!

**-పొదుపరులను మోసగించిన వైనం**

**-కోట్లాది రూపాయలతో పరార్**



**పరకాల- ప్రభాతవార్త:**

పుట్టగొడుగుల్లా చిట్ ఫండ్ ఫైనాన్స్ కంపెనీలు, కొన్నాళ్ల నమ్మకంగా నడపడం ఆపై కోట్లాది రూపాయలు జమ కాగానే షరా మామూలుగా మారి పోయింది. రిజిస్ట్రేషన్ తీసుకొని సంస్థలను ప్రారంభించడం, ఏజెంట్లను నియమించి పొదుపరులను చేర్పించుకోవడం వారి నైజం. పరకాలలో ఇటీవల రెండు చిట్‌ఫండ్ సంస్థలు పొదుపరులను సొమ్ముతో ఉడాయించిన ఉదాంతాలు చోటు చేసుకున్నాయి. కోట్లాది రూపాయలు దోడుకొని పరారీలో ఉన్నారని బాధితులు గుండెలు బాదుకుంటున్నారు, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు భవిష్యత్తు కోసం తమ సంతాన చదువుల కోసం పైసా పైసా కూడ పెట్టి చిట్ ఫండ్ సంస్థల్లో పొదుపు చేయడం గమనార్హం. చాలా మంది గడువు పూర్తి కాగానే తమ డబ్బులు విడిపించుకోవడానికి అక్కడ ఆ చిట్‌ఫండ్ సంస్థ ఉండకపోవడంతో గుండెలు పిండేసే బాధతో విలపించడం గమనార్హం. ఈ రెండు చిట్ ఫండ్ సంస్థల్లోని ఒక సంస్థలో ఒక వ్యాపారి కోటి రూపాయల దాక పొదుపు చేయడం, సంస్థ బోర్డు తిప్పేయడంతో ప్రాణాలు తీసుకునే దుస్థితి ఏర్పడిందని సదరు పొదుపరి సన్నిహితులు తెలిపారు. పరకాల పట్టణంలోని హుజురాబాద్‌రోడ్డులో ఒక సంస్థ హన్మకొండ రహదారిలో మరో సంస్థ బోర్డు తిప్పేశాయి. దాంతో రెండు సంస్థలలోని పొదుపరులు వారి ఆచూకి ఆరాతిస్తూ, వేట మొదలు పెట్టడం గమనార్హం. ఇదిలా ఉండగా మరో రెండు చిట్‌ఫండ్ సంస్థలు కూడా బోర్డు తిప్పే స్థితిలో ఉన్నాయని పొదుపరులు ఆ సంస్థల చుట్టూ తిరుగుతున్నట్లు తెలిసింది. ఆ రెండు సంస్థలు సైతం రిజిస్ట్రేషన్ కలిగినవే కావడం గమనార్హం.

# జీవ వైవిధ్యంపై అవగాహన సదస్సు

**కేసముద్రం, జూలై 1, ప్రభాతవార్త**



మండలంలోని కల్వల గ్రామపంచాయతిలో శనివారం జీవవైద్య అవగాహన సదస్సు నిర్వహించారు. జీవవైవిద్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారి అనమనేని లక్ష్మి మాట్లాడుతూ పంచాయతి పరిధిలో ఉన్న మొక్కలు, జంతువులు, పక్షులు, చేపలు, పంటలు, ఔషధ మొక్కల వివరాలను రిజష్టర్లలో నమోదు చేసి పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గంట అశోక్‌రెడ్డి, జీవవైవిద య కమిటి సభు యలు గంట దామోదర్‌రెడ్డి, ఆకుల సుధాకర్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, మూరగుండ్ల అలివేలు, కేయూ ఎమ్మెస్సీ బోటనీ విద్యార్థిని చిరగోని అనూష పాల్గొన్నారు.

# కేసముద్రం లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట

**కేసముద్రం, జూలై 1, ప్రభాతవార్త**

కేసముద్రం లయన్‌స్‌క్లబ్ శాఖకు పలు అవార్డులు దక్కాయి. 2022-23 లయన్ స్టిక్ ఇయర్స్ గాను కేసముద్రం క్లబ్‌శాఖకు బెస్ట్ పర్మినెంట్ ప్రాజెక్టు వర్క్ అవార్డు రాగా ఫ్రీజర్, వైకుంతరథం నిర్వహిస్తున్న బెస్ట్ జిల్లా జాయంట్ ట్రెజరర్ చిర్రయాకాంతంగౌడ్‌కు, బెస్ట్ జోన్ అడ్వైజర్‌గా డాక్టర్ చంద్రశేఖర్‌కు, కమిట్‌మెంట్




జోనల్ చైర మన్‌గా యర్నం శ్రీరాములుకు, ఉత్తమ సెక్రెటరీగా లక్కాకుల సత్యనారాయణకు మొత్తం ఐదు అవార్డులు దక్కినట్లు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు. వీరంతా జనగాం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కడి లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరుశురాములు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.